# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

ఆదివారం, జూలై 14, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు తెరుచుకోనున్న జగన్నాథుడి రత్న భాండాగారం

భువనేశ్వర్: ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రత్న భాండాగారం ఆదివారం తెరుచుకోనుంది. ఈ మేరకు జస్టిస్ బిశ్వనాథ్ రథ్ అధ్యక్షతన 16 మందితో ఏర్పాటు చేసిన కమిటీ నిర్ణయం తీసుకుంది. శ్రీక్షేత్రంలో జగన్నాథునికి నిత్యం 119 మూలికా సేవలు జరుగుతాయి. వీటిని నిర్ణీత వేళల్లో సేవాయత్‌లు చేపడతారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సేవలకు అంతరాయం కలగకూడదు. ప్రస్తుతం పూరీలో రథయాత్ర జరుగుతోంది. 19 వరకు జగన్నాథ, బలభద్ర, సుభద్రలు ఆలయం వెలుపల ఉంటారు. ఈ నేపథ్యంలో అధికారులు చేపట్టనున్న లెక్కింపునకు ఎన్ని రోజులు పడుతుంది? ఎవరు పాల్గొంటారు? భాండాగారం మరమ్మతులు, లెక్కింపు ఒకేసారి జరగనుందా? తదితర వివరాలు వెల్లడి కాలేదు. భాండాగారం తలుపులు తెరవడానికి ఎంతమంది వెళ్తారన్న దానిపై కూడా ఇంకా స్పష్టత లేదు. ఈ ప్రక్రియంతా పూర్తి చేయడానికి మార్గదర్శకాలు జారీ కానున్నాయి. ఈసారి వివరాల నమోదును డిజిటలైజేషన్ చేయిస్తామని ఒడిశా న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ తెలిపారు.

## వారంలో 'అమృత్' టెండర్లు రద్దుచేయాలి..

**రేవంత్ సోదరుడు, బావమరిదికి కాంట్రాక్టులు**

**రద్దు చేయకపోతే ఉద్యమం: బీజేఎల్పీ నేత ఏలేటి**



హైదరాబాద్, జూలై 13: అమృత్ పథకం పనులకు సంబంధించి పిలిచిన టెండర్లను వారం రోజుల్లో రద్దు చేసి, గ్లోబల్ టెండర్లను పిలవాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కేటాయింపులో అవినీతి జరిగిందని, మూడు కంపెనీలకు 40శాతం అధిక రేటుతో పనులు కట్టబెట్టారని ఆరోపించారు. సీఎం రేవంత్ బావమరిది సృజన్ కంపెనీ శోధకి రూ. 1,110కోట్లు, రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి కంపెనీ కేఎల్‌ఆర్‌కు రూ.1,135కోట్లు, మరో ప్రముఖ కంపెనీకి రూ.1,200కోట్ల అంచనాతో అమృత్ స్కీం పనులను ప్రభుత్వం కట్టబెట్టిందని చెప్పారు.

గ్లోబల్ టెండర్లు పిలిస్తే కనీసం 30శాతం తక్కువకు పనులు చేయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి మహేశ్వర్‌రెడ్డి సవాల్ చేశారు. వారం రోజుల్లో టెండర్లు రద్దు చేయకపోతే బీజేపీ ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు. రేవంత్ బావమరిది సృజన్ అటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలిసి వ్యాపారం చేస్తారని.. ఇక్కడ ఆయనకు కాంగ్రెస్ కాంట్రాక్టులు ఇస్తుందని అన్నారు. రేవంత్ బాబా-11 దొంగలు మాదిరి ఎవరికి తోచినంత వారు బీ ట్యాక్స్, యూ ట్యాక్స్, డబుల్ ఆర్, ట్రిపుల్ ఆర్ ట్యాక్స్ పేరిట రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారన్నారు.



# డ్రగ్స్‌పై యుద్ధం

## సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించిందని.. అందులో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. డ్రగ్స్‌ను నియంత్రించేందుకు డీజీపీ నేతృత్వంలో 400 మందితో తెలంగాణ నార్కోటిక్ బ్యూరోను ప్రభుత్వం ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ జేఎన్‌టీయూ ఆడిటోరియంలో ఎన్ఎస్-ఎస్ విద్యార్థులతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.

"రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలే కాకుండా మాదక ద్రవ్యాల్లాంటి పెదధోరణులు ప్రబలుతున్నాయి. మన చేతిలోని సెల్‌ఫోన్ సమాచార వ్యవస్థగానే కాకుండా చాలా సమస్యలకు కారణమవుతోంది. అందుకే చిన్నపిల్లల్ని వాటికి దూరంగా ఉంచాలి. విద్యార్థులకు సోషల్, మోరల్, కమ్యూనిటీ పోలీసింగ్‌ను నేర్పించాలి. ఇక్కడే విద్య, రాజకీయ వ్యవస్థలు బాధ్యత తీసుకొని అవగాహన సదస్సులు నిర్వహించాలి. అందులో భాగంగానే ఈ సదస్సు నిర్వహించాం. ఎన్ఎస్ఎస్ విద్యార్థులూ ఆ బాధ్యతను తీసుకోవాలి. ఎక్కువ ఫీజులు కట్టే పెద్ద పాఠశాలల్లోనూ పరిస్థితులు బాగాలేవు. విద్యాసంస్థల యాజమాన్యాలతో మాట్లాడి పిల్లలకు మోరల్ పోలీసింగ్ నేర్పించాలని చెప్పాం. హైదరాబాద్ సింగరేణి కాలనీలో సాయంత్రమైతే అరుగుపై గంజాయి పెట్టే పరిస్థితి ఉంది. పోలీసులు వచ్చి అలాంటి కాలనీలను తనిఖీలు చేయడం కష్టం. కానీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చెబితే పోలీసులు కాలనీని నిర్బంధించి నిర్మూలించేందుకు అవకాశముంటుంది.

### విద్యాసంస్థల్లో వాలంటీర్ల వ్యవస్థ బలోపేతం

విద్యార్థుల పోరాటాలతో తెచ్చుకున్న రాష్ట్రంలో అదే విద్యార్థులు గంజాయి మత్తులో జోగడం మంచిది కాదు. కేరళలో మాదిరిగా విద్యాసంస్థల్లో మోరల్ పోలీసింగ్‌తో కూడిన వాలంటీర్ల వ్యవస్థను బలోపేతం చేయాలి. రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసేలా ఎస్పీలను పురమాయించాలని డీజీపీకి సూచిస్తున్నా. రాష్ట్రంలో క్రీడావ్యవస్థ నిర్వీర్యమైపోయింది. క్రీడల్ని ప్రోత్సహించడంలో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గానికో మోడల్ స్టేడియం నిర్మించాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. నిజామాబాద్ బాక్సర్ నిఖత్

- మిగతా 2వ పేజీలో

## రెండు జాతీయ పార్టీల మధ్య నలిగిపోతున్న కేసీఆర్



హైదరాబాద్, జూలై 13 (వాయిస్ టుడే): బీఆర్ఎస్.. ప్రస్తుతం తెలంగాణలో కనుమరుగవుతున్న పార్టీ. కాంగ్రెస్, బీజేపీ నేతలను ఈ అంశంపై పలకరిస్తే, కనుమరుగైపోయిన పార్టీ అని అంటారు. వాళ్ల మాటలు ఎలా ఉన్నా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన సీట్లు, సాధించిన ఓట్లను బట్టి బీఆర్ఎస్ ప్రాభవం క్రమక్రమంగా తగ్గిపోతోంది. ప్రచార సమయంలో బీజేపీ, కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలుపుతానన్నారు కేసీఆర్. కానీ, ఇప్పుడు ఆ రెండు పార్టీల మధ్యే ఆయన నలిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది.వరుస ఓటముల తర్వాత కేసీఆర్ పెద్దగా బయట కనిపించడం లేదు. ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. అటు చూస్తే కుమార్తె కవిత జైలులో ఊచలు లెక్కబెడుతున్నారు. కేటీఆర్ మాట వినే నేతలు తక్కువే. ఇదే అదునుగా పార్టీ నుంచి వలసలు జోరందుకున్నాయి. పోతే పోండి అన్న ధోరణిలో కేసీఆర్ ఈమధ్యే సమావేశాలు నిర్వహించి ఉన్న లీడర్లకు క్లాసులు తీసుకున్నారు. దొరికిందే ఛాన్స్ అని వరుసబెట్టి నాయకులు జంప్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకోవడం అంత ఈజీ కాదనే వాదన జరుగుతోంది. ఇదే సమయంలో ఫాంహౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశాన్ని నిర్వహించారు. కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీ టూర్ ముగించుకుని వచ్చిన వెంటనే కేసీఆర్ సడెన్ మీటింగ్ పెట్టడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కే బెయిల్ రావడం కష్టమైపోయింది. అలాంటిది, కీలక సూత్రధారిగా పేర్కొన్న కవితకు బెయిల్ రావడం అంత ఈజీ పని కాదు. కానీ, కేటీఆర్ మాత్రం కవితను బయటకు తీసుకొస్తామని శపథం చేశారు. కొద్ది రోజుల క్రితం పార్టీ నేతలకు ఇదే చెప్పారు. ఈ క్రమంలోనే ఢిల్లీ ఫ్లైట్ ఎక్కిన ఆయన, హరీష్‌తో కలిసి వారం రోజులు అక్కడే ఉన్నారు. లాయర్లతో అనేక చర్చలు జరిపారు. కవితనూ కలిసి ఓదార్చారు. ఈ టూర్ నేపథ్యంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. బీజేపీతో కేటీఆర్, హరీష్ సంప్రదింపులు జరిపినట్టు వార్తలు వచ్చాయి.

- మిగతా 2వ పేజీలో



## మంత్రి దృష్టికి విద్యుత్తు ప్రైవేటీకరణ అంశం

### పొంగులేటిని కలిసిన టీఆర్వీకేఎస్ నేతలు

ఖైరతాబాద్: తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం (టీఆర్వీకేఎస్) నేతలు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, ప్రసార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణ అంశంతోపాటు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సంఘం గౌరవ అధ్యక్షుడు కోడూరి ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్, ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్, సీనియర్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కరంట్‌రావు తదితరులు... రాష్ట్రంలో విద్యుత్తు సంస్థలను ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నారనే అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి విద్యుత్తు ఉద్యోగులకు ఉన్న అపోహలు తొలగించేందుకు ప్రయత్నం చేస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లోకి మరో ఎమ్మెల్యే గాంధీ..



హైదరాబాద్, జూలై 13 (వాయిస్ టుడే): తెలంగాణలో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు హస్తం పార్టీలో చేరగా.. తాజాగా ఆ పార్టీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శనివారం కాంగ్రెస్‌లో చేరారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గాంధీతో పాటు ఆయన అనుచరులు, పలువురు కార్పొరేటర్లు హస్తం తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఇప్పటివరకూ హస్తం పార్టీలో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది.ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాస్ గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరారు.

**'అభివృద్ధి కోసమే':** నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అభివృద్ధిపై సీఎం రేవంత్ తనకు హామీ ఇచ్చారని.. అందుకే కార్యకర్తలు, శ్రేయోభిలాషుల సూచనతోనే పార్టీ మారుతున్నట్లు చెప్పారు.

# అనర్హులకూ ఆసరా!

**ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పొందుతున్నట్లు గుర్తింపు**

**5,650 మంది నుంచి సొమ్ము రికవరీకి ప్రభుత్వం చర్యలు**



హైదరాబాద్: రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేద కుటుంబాల వారికి అందాల్సిన ఆసరా పింఛన్లు దుర్వినియోగమవుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ కుటుంబ పింఛను పొందుతున్న వారు సైతం 'ఆసరా' పొందుతున్నట్లు వెల్లడైంది. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణలో బయటపడిన వారికి ఈపింఛను రద్దు చేయడంతో పాటు గతంలో పొందిన మొత్తాన్ని రికవరీ చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ నిబంధనల మేరకు తెల్లకార్డు కలిగిన పేద వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, బీడీ కార్మికులు, రాళ్లు కొట్టేవారు, చేనేత పనివారు, దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, హెచ్ఐవీ రోగులకు ఆసరా పథకం వర్తిస్తుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి తెల్లరేషన్ కార్డు ఉన్నవారు ఈ పింఛనుకు అర్హులు.

ఇటీవల కొందరు ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబీకులు.. పదవీ విరమణ అనంతరం పొందే పింఛన్లతో పాటు.. ఆసరా పింఛన్లు అందుకుంటున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో దానిపై విచారణ జరపాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)కు ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా సెర్ప్, ఆర్థికశాఖ వద్ద ఉన్న జాబితాలను పరిశీలించగా.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,650 మంది ప్రభుత్వోద్యోగులు తమ రిటైర్‌మెంట్ పింఛనుతో పాటు.. ఆసరా పింఛన్లు అందుకున్న జాబితాలో ఉన్నట్లు వెల్లడైంది. వీరిలో 3,824 మంది ఇప్పటికే చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. మిగతా 1,826 మంది ఇప్పటికీ రెండు

- మిగతా 2వ పేజీలో



## అనంత్ అంబానీ, రాధికలకు ప్రధాని మోదీ శుభ్ ఆశీర్వాద్

ముంబయి: రిలయన్స్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికల పెళ్లి వేడుకల్లో రెండోరోజైన శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు రాజకీయ అతిరథ మహారథులు తరలివచ్చి నూతన వధూవరులకు 'శుభ్ ఆశీర్వాద్' అందించారు. జియో కన్వెన్షన్ సెంటర్‌కు విచ్చేసిన ప్రధానికి ముకేశ్, నీతా అంబానీ దంపతులు ఎదురేగి స్వాగతం పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రులు ఎన్.చంద్రబాబునాయుడు , ఏక్‌నాథ్ శిందే, మమతా బెనర్జీ, ఎం.కె.స్టాలిన్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, 'ఇండియా' కూటమికి చెందిన మాజీ సీఎంలు లాలూప్రసాద్ యాదవ్, అఖిలేశ్ యాదవ్, ఉద్ధవ్‌ఠాక్రే, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, కాంగ్రెస్ నేత కమల్‌నాథ్ కూడా హాజరయ్యారు. అమెరికన్ ఇన్‌ఫ్లుయెన్సర్లు అయిన కర్దాషియన్ సోదరీమణులు కిమ్, ఖ్లో ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్రా రూపొందించిన భారతీయ సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. ఈ పెళ్లివేడుక తమ పాపులర్ రియాలిటీ టీవీ షో 'ది కర్దాషియన్స్'లో ప్రసారం అవుతుందని కిమ్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో తెలిపారు.

## జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ఏసీ బస్సులు

### మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



# డ్రగ్స్‌పై యుద్ధం

- మొదటిపేజీ తరువాయి

జరీన్‌కు రూ.2 కోట్ల నగదు బహుమతిగా అందించాం. నిబంధనలను సడలించి ఇప్పుడు డీఎస్పీ ఉద్యోగమిస్తున్నాం.

### వినతిపత్రమిచ్చిన చేతికే పోస్టింగ్

మీరంతా.. మనమెందుకు నిఖత్‌జరీన్, సిరాజుద్దీన్, రేవంత్‌రెడ్డిలు కాకూడదు అనుకోవాలి. నల్లమల అడవుల్లో మారుమూల గ్రామంలో ప్రాథమికవిద్యను అభ్యసించి.. జడ్పీహెచ్‌ఎస్‌లో చదువుకొని ప్రజాసమస్యల పరిష్కారంలో మమేకమైనందుకే నేను ఇక్కడి వరకూ రాగలిగా. ఈరోజు ఇక్కడున్న పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి నేను జడ్పీటీసీగా ఉన్నప్పుడు మహబూబ్‌నగర్‌లో ఎస్పీ. మా మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌ను 60 కి.మీ. దూరంలోని బాలానగర్‌కు మార్చారు. ఎవరైనా ఫిర్యాదు చేసేందుకు వెళ్లాలంటే మూడు బస్సులు మారేవారు. నేనిచ్చిన వినతిపత్రంతో ఆయన ఠాణాను మాఊరికి మార్చారు. ఆరోజు నేను జడ్పీటీసీనే కదా ఆ పనిచేయాల్సిన అవసరం లేదని అనుకుంటే.. ఈరోజు సీపీగా శ్రీనివాసరెడ్డికి పోస్టింగ్ ఇచ్చే కుర్చీలో ఉండేవాడిని కాదు. 16-25 ఏళ్లలోపు వేసుకున్న రోడ్‌మ్యాప్‌తోనే మన భవిష్యత్తు ముడిపడి ఉంటుంది. అబ్దుల్‌కలాం సామాన్యకుటుంబం నుంచి వచ్చి సైంటిస్ట్‌గా రాణించి రాష్ట్రపతి అయ్యారు. శ్రీకాంతాచారి, ఇషాంత్‌రెడ్డి, కిష్టయ్య, యాదయ్యలు మాకెందుకు అనుకుంటే తెలంగాణ వచ్చేదా? ఇప్పుడు మీరు నెరవేర్చే బాధ్యతలే రేపటి తరానికి బాటలవుతాయి" అని సీఎం అన్నారు.

### డ్రగ్స్ రహితంగా మార్చుకుందాం

"అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దుకుందాం. ఇందులో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను భాగస్వాములుగా చేసేందుకు సీఎం స్వయంగా వచ్చారు. సీఎంకు అందరం మద్దతిద్దాం. మానవసేవే మాధవసేవ అన్న గాంధీ మాటలకు అనుసరణీయంగా ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లుగా చిన్నవయసులో ముందుకు రావడం గొప్ప విషయం" అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

### 32 వేల మంది పోలీసులకు 30 వేల మంది వాలంటీర్ల తోడు

"మూడు కమిషనరేట్లలో 32 వేల మంది పోలీసులకు 30 వేల మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తోడైతే సమాజంలో మార్పు తప్పకుండా వస్తుంది. సైబర్ మోసంలో ఓ వ్యక్తి రూ.7 కోట్లు కోల్పోయి.. వెంటనే 1930 నంబరుకు సమాచారం ఇవ్వగా సొమ్మును ఫ్రీజ్ చేయగలిగాం" అని డీజీపీ జితేందర్ తెలిపారు. కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, అవినాశ్‌మహంతి, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

# రెండు జాతీయ పార్టీల మధ్య నలిగిపోతున్న కేసీఆర్

- మొదటిపేజీ తరువాయి

అయితే, ఈ ప్రపోజల్‌కు కమలనాథులు సరే అన్నారని, కాకపోతే కవితను అప్రూవర్‌గా మారమని కండిషన్ పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే విషయాన్ని నగరానికి వచ్చీ రాగానే కేసీఆర్‌కు కేటీఆర్, హరీష్ వివరించినట్టు మాట్లాడుకుంటున్నారు. ఓవైపు బీఆర్ఎస్ లీడర్లను కాంగ్రెస్ లాగేసుకుంటోంది. ఇంకోవైపు పలు కేసులు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ మద్దతు ఉంటేనే మనుగడ సాధ్యమనే భావనలోకి కేసీఆర్ వచ్చినట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. అందుకే, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం నిర్వహించి వారిని ట్యూన్ చేస్తున్నారని అంటున్నారు. మొత్తంగా కేటీఆర్, హరీష్ ఢిల్లీ టూర్ నేపథ్యంలో కేసీఆర్ తీసుకోబోతున్న నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### బీజేపీలోకి హరీశ్ రావు

తెలంగాణలో నేతలు పార్టీల మార్పులకు సంబంధించి చర్చలు జోరుగా వినిపిస్తున్న విషయం తెలిసిందే. తాజా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే ఊహించని నేతలు సైతం ఇతర పార్టీలోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవలే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కారణాలు ఏవైనా కూడా పార్టీని వీడటంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతున్నది. గతంలో కాంగ్రెస్ ను ఖాళీ చేసేందుకు ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు ఖాళీ అవుతుందా..? ఏందీ అని అనుకుంటున్నారు జనాలు. ఇంకొందరు నేతలేమో బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమంటున్నారు. ఇటీవలే జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో కూడా బీఆర్ఎస్ నేతలు.. అది కూడా పేరు మోసిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్, బీజేపీ పార్టీలోకి వెళ్లారు. అప్పుడు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చే జరిగింది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఇప్పటికీ పలువురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. తాజాగా ప్రకాశ్ గౌడ్ కూడా జాయిన్ అవుతనంటూ ప్రకటించారు. ఈ నేపథ్యంలో మరో అంశం తెరమీదకు వస్తోంది. సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారంటూ పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతుంది. ఈ అంశంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ కాబోతుందని చెప్పారు. హరీశ్ రావు కూడా పార్టీని వీడబోతున్నారని, బీజేపీలోకి వెళ్లబోతున్నారంటూ ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమంటూ ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. అందువల్ల కేసీఆర్ రాజకీయాలను వదిలేసి ఇంట్లోనే ఉంటే బెటర్ అని ఆయన సలహా ఇచ్చారు. కాగా, చాలా సందర్భాల్లో హరీశ్ రావు పార్టీ మారబోతున్నారంటూ పలువురు నేతలు పేర్కొన్న సందర్భంలో ఆయన స్పందించారు. ఆ నేతల వ్యాఖ్యలను ఖండించారు. తాను బ్రతికున్నన్ని రోజులు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని తేల్చిచెప్పారు. పార్టీని విడాల్సి వస్తే తాను రాజకీయాల నుంతి శాశ్వతంగా తప్పుకుంటానంటూ చెప్పుకొచ్చారు. అయితే, రాజగోపాల్ రెడ్డి ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంతో భారీగా చర్చ కొనసాగుతుంది. హరీశ్ రావు నిజంగానే పార్టీ మారుతున్నారా..? అంటూ జనాలు చెవులు కొరుక్కుంటున్నారు. చూడాలి మరి రాజగోపాల్ రెడ్డి చెప్పినట్టు హరీశ్ రావు పార్టీ మారబోతున్నారా లేదా అనేది. ఎందుకంటే.. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇదే మాదిరిగా పార్టీని మారబోం.. రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు బీఆర్ఎస్ లోనే ఉంటామని ఇవాళ చెప్పి.. రేపు మరో పార్టీలో చేరిపోయారు. ఈ పరిస్థితులను పరిశీలించిన ప్రజలు.. హరీశ్ రావు కూడా పార్టీ మారినా ఆశ్చర్యపోనక్కర్లేదు అంటున్నారు.




# దుమారం రేపుతున్న ధర్మేంద్ర ప్రధాన్ కామెంట్స్

హైదరాబాద్, జూలై 13 (వాయిస్ టుడే): ఢిల్లీ నుంచి వచ్చి తెలంగాణ బీజేపీలో అలజడి రేపి వెళ్లారు ధర్మేంద్ర ప్రదాన్. సామాన్య కార్యకర్త సీఎం అవుతారన్న ఆయన వ్యాఖ్యలపై.. ఎవరా వ్యక్తి అని సీనియర్లు, జూనియర్లు గుసగుసలాడుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరు ఎంపిక అవుతారో అన్నదానిపై టీ బీజేపీలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో.. 2028లో బీజేపీ సీఎం అంశంపై ధర్మేంద్రప్రధాన్ వ్యాఖ్యలు మరో సీరియస్ డిస్కషన్‌కు తెరలేపాయి. శంషాబాద్ వేదికగా తెలంగాణ బీజేపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌కి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. మొత్తం 15తీర్మానాలను ఆమోదించిన కార్యవర్గం నుంచి ఒక్కొక్కరూ తమ అభిప్రాయాలు చెప్పారు. 8 సీట్లలో బీజేపీని గెలిపించిన ప్రజలకు అందరూ ఒకే మాటగా సెల్యూట్ చెప్పారు. అయితే రాష్ట్రంలో పార్టీ బలపడుతుండడం..మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత వెరసి.. 2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం అని అంతా తేల్చారు. ఆ ధీమాకు కొనసాగింపుగా ధర్మేంద్ర ప్రదాన్ చేసిన కామెంట్స్ కొత్త చర్చకు దారి తీశాయి. 2028లో బీజేపీ నుంచి ఓ సామాన్య కార్యకర్తే సీఎం అవుతారని ఆయన క్లియర్ కట్‌గా చెప్పేశారు. పార్టీ కోసం పోస్టర్లు అంటించిన ఓ సామన్య కార్యకర్త సీఎం అవుతారన్నారు. ఇదేదో ఫ్లోలో వచ్చిన డైలాగ్ కాదు. సామాన్య కార్యకర్తలను ఉత్సాహపరచానికి పేపర్‌పై రాసుకొచ్చి చెప్పిన మాటలా కూడా లేదు. కావాలంటే నా మాటగా రాసి పెట్టుకోండి అంటూ ఆగి ఆగి చెప్పారు కేంద్రమంత్రి ధర్మేంద్రప్రదాన్. పోస్టర్లు అంటించిన సామాన్య కార్యకర్తే సీఎం అవుతాడంటూ ధర్మేంద్ర ప్రదాన్ వ్యాఖ్యానించడం ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కొత్త చర్చకు దారి తీసింది. కావాలంటే రాసిపెట్టుకోండి అంటూ ధీమాగా చెప్పిన ప్రధాన్ వ్యాఖ్యలపై పార్టీలో సీరియస్‌గానే డిస్కషన్ జరుగుతుంది. మీటింగ్‌లో కావాలనే ఓ సంకేతం, సందేశం ఇచ్చారని కొందరు కార్యకర్తలు అంటున్నారు. ధర్మేంద్ర సందేశం నిజమేనా?.. ఇంతకీ ఎవరా సామాన్య కార్యకర్త అంటూ తెలంగాణ బీజేపీలో ఆసక్తికర చర్చ జరుగుతుంది.

# జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ఏసీ బస్సులు



నల్గొండ: తాము అధికారంలోకి వచ్చాక నష్టాల్లో నడుస్తున్న ఆర్టీసీని బలోపేతం చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి కొత్త బస్సులను ప్రారంభించారు. అన్ని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ఏసీ బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కొత్తగా వెయ్యి బస్సులు కొనుగోలు చేశామని చెప్పారు. మరో 1500 బస్సులను కొనుగోలు చేసేందుకు సిద్ధమైనట్లు వివరించారు. ఆర్టీసీతో పాటు కార్మికులను సంరక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల్లోగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేశామని, ఆర్టీసీ కార్మికులకు 21 శాతం డీఏ ఇచ్చామని, రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు మంజూరు చేశామని వివరించారు. మిగిలిన మొత్తాన్ని ఈ నెలాఖరు నాటికి వారి ఖాతాలో జమచేస్తామని వెల్లడించారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు వివరించారు. అనంతరం మహాత్మ జ్యోతిబా ఫులే, సావిత్రి బాయి ఫులే విగ్రహాలను ఆవిష్కరించారు. ఆ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ బీసీల కులగణనకు నిధులు కేటాయించామని చెప్పారు. గురుకులాలను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. పెండింగ్‌లో ఉన్న బోధన రుసుం బకాయిలను దశల వారీగా విడుదల చేస్తామని తెలిపారు. బీసీ పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులకు పింఛన్, ఇంటి స్థలం గురించి చర్చిస్తున్నామని వివరించారు.

# పోటీ పరీక్షల వాయిదాకు రోడ్డెక్కిన నిరుద్యోగులు

గాంధీనగర్: డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ అభ్యర్థులు శనివారం రాత్రి హైదరాబాద్ చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయం వద్ద మెరుపు ఆందోళనకు దిగారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ క్రాస్‌రోడ్డు మీదుగా అశోక్‌నగర్ క్రాస్‌రోడ్డుకు చేరుకున్నారు. వందల మంది అభ్యర్థులు గ్రూప్-2, 3 పోస్టుల సంఖ్యను పెంచాలని, డీఎస్సీని వాయిదా వేయాలని నినాదాలు చేస్తూ బైఠాయించారు. అశోక్‌నగర్ వద్ద ఆందోళనలో.. ఒక యువతి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేయడంతో ఆమెను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు సరికాదంటూ విద్యార్థులు నినదించారు. ధర్నా కారణంగా అశోక్‌నగర్ ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మరోవైపు డీఎస్సీ వాయిదా వేయాలనే డిమాండ్‌తో ఓయూతోపాటు దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్ వద్ద కూడా నిరుద్యోగులు ఆందోళనలు చేపట్టారు.






# గృహజ్యోతి' స్కీమ్ అర్హులకు అలర్ట్

హైదరాబాద్, జూలై 13 (వాయిస్ టుడే): గృహజ్యోతి పథకానికి సంబంధించి దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కీలక అప్డేట్ ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు మరో అవకాశం ఇచ్చింది. ఈ మేరకు TGSPDCL సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న వాళ్లు వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందించేందుకు గృహజ్యోతి స్కీమ్ ను తీసుకొచ్చింది. ఇందుకోసం మార్గదర్శకాలను ఖరారు చేసిన లబ్ధిదారులను గుర్తించింది. ప్రత్యేకంగా ప్రజాపాలన అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించింది. ఇందులో ఉచితి విద్యుత్ స్కీమ్ కు సంబంధించిన దరఖాస్తుల్లో పలువురు విద్యుత్ కనెక్షన్ నంబరును తప్పుగా ఎంట్రీ చేసి ఇచ్చారు. ఫలితంగా ఇలాంటి వారు అర్హత ఉన్నప్పటికీ జీరో బిల్లులు జనరేట్ కావటం లేదు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొత్తగా సవరణ చేసే అవకాశం కల్పించారు. అర్హులైన వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఏమైనా తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. జులై 1 నుంచి ఆర్‌బీఐ మార్గదర్శకాలను అనుసరించి విద్యుత్ బిల్లులు చెల్లింపు ప్రక్రియలో మార్పులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి యాప్‌ల ద్వారా చెల్లించడం నిలిపివేసినట్లు విద్యుత్ పంపిణీ సంస్థలు ఇటీవలే ప్రకటన చేశాయి. దీంతో చాలా మంది వినియోగదారులు చెల్లింపుల విషయంలో కాస్త గందరగోళానికి గురువుతున్నారు. మళ్లీ కరెంట్ ఆఫీసులకు వెళ్లి పేమెంట్ చేయాలా..? అన్న సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే వినియోగదారులు గతంలో మాదిరిగానే సింపుల్ గా పేమెంట్ చేసే అవకాశం ఉంది. ఈ విషయంలో టెన్షన్ పడాల్సిన అవసరమే లేదు. ముందుగా మీరు %u+ట్రాణజూ% అధికారిక వెబ్ సైట్ లోకి వెళ్లాలి. హెూం పేజీలోనే బిల్ పేమెంట్ ఆప్షన్ కనిపిస్తుంది. ఇందులో వివరాలను నమోదు చేసి సింపుల్ గా కరెంట్ బిల్లును క్లియర్ చేసుకోవచ్చు. కేవలం వెబ్ సైట్ మాత్రమే కాదు.. యాప్ ను కూడా ఇన్ స్టాల్ చేసుకోనిఈ ప్రక్రియను కంప్లీట్ చేయవచ్చు.

# అనర్హులకూ ఆసరా!

- మొదటిపేజీ తరువాయి

పింఛన్లు అందుకుంటున్నట్లు తేలింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 427 మంది రెండేసి పింఛన్లు పొందుతున్నారని అధికారులు నివేదించారు. ఈ జిల్లాలో దాదాపు రూ.2.50 కోట్లు ఆసరా పింఛన్లతో దుర్వినియోగమైనట్లు అక్కడి అధికారులు అంచనా వేశారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా కొన్నేళ్లుగా పలువురు రెండు పింఛన్లు అందుకున్నట్లు గత నెలలో నిర్వహించిన తనిఖీల్లో తేలింది. వెంటనే వారికి ఆసరా పింఛన్లు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఆ నిధులను వెంటనే వారు ఎప్పటినుంచి 'ఆసరా'లో పేరు నమోదు చేసుకొని దానిని పొందారో.. ఆ మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని నిర్దేశించింది. ఈ మేరకు లబ్ధిదారులకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు.

### పక్షవాతంతో బాధపడుతున్న మహిళకు నోటీసులా?: కేటీఆర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పక్షవాతంతో బాధపడుతున్న 80 ఏళ్ల వృద్ధురాలు దాసరి మల్లమ్మకు ఆసరా పింఛను కింద ఇచ్చిన డబ్బులపై ప్రభుత్వం నోటీసు ఇవ్వడం అమానవీయ చర్య అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. "కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో హామీలిచ్చారు. చివరికి వృద్ధుల నుంచి పింఛను లాక్కుంటున్నారు. రేవంత్ సర్కారు ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ, వేల మంది ఆసరా పింఛను లబ్ధిదారుల నుంచి డబ్బును ప్రభుత్వానికి చెల్లించాలని నోటీసులిస్తోంది. మల్లమ్మకు ఆసరా పింఛను కింద ఇచ్చిన రూ.1.72 లక్షలను వెనక్కి కట్టాలని నోటీసు ఇచ్చారు. కేసీఆర్ సర్కారు ఇచ్చిన 'ఆసరా' సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ ప్రభుత్వం దారుణ వైఖరిని నిరూపిస్తోంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఆమె అనర్హురాలు: ప్రభుత్వం వెల్లడి

పింఛను పొందేందుకు దాసరి మల్లమ్మ అనర్హురాలని ప్రభుత్వం పేర్కొంది. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం బాబుక్యాంపు ప్రాంతానికి చెందిన మల్లమ్మ కుమార్తె రాజేశ్వరి దంతుకూరులో ఏఎన్ఎంగా పనిచేసేవారు. 2010లో రాజేశ్వరి మరణించారు. ఆమెకు పెళ్లి కాకపోవడంతో డిపెండెంట్‌గా ఉన్న తల్లి మల్లమ్మకు రూ.20,000 కుటుంబ పింఛనుగా ప్రభుత్వం ప్రతినెలా చెల్లిస్తోంది. మరోవైపు ఆసరా పింఛను కూడా ప్రతినెలా ఆమెకు అందుతున్నట్లు ఇటీవల సర్వేలో తేలింది. అందుకే జూన్ నెల నుంచి ఆమెకు ఆసరా పింఛనును అక్కడి జిల్లా అధికారులు నిలిపివేశారు. గతంలో పొందిన 'ఆసరా' సొమ్ము రికవరీకి చర్యలు చేపట్టారు" అని ప్రభుత్వం వెల్లడించింది.

### అర్హులకే పింఛన్లు: మంత్రి సీతక్క

హైదరాబాద్: అర్హులకు పింఛన్లు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వృద్ధురాలు దాసరి మల్లమ్మ విషయంలో రెండు రకాల పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వ నిబంధనలు అంగీకరించవని ఆమె శనివారం తెలిపారు. ప్రతిపైసా అర్హులకే దక్కాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. "పింఛన్ల పంపిణీలో అక్రమాలను అరికట్టడంతో పాటు ఎప్పటికప్పుడు లబ్ధిదారుల జాబితాను నవీకరిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతూ.. సంక్షేమ ఫలాలు అవసరమైన వారికే దక్కేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకుంటూ మానవీయకోణంలో పాలన సాగిస్తున్నాం" అని సీతక్క వెల్లడించారు.

# సుధీర్ రెడ్డి కక్కుర్తే రేవంత్ రెడ్డి పదవికి గండం!

**ఘట్కేసర్ బిజెపి ఎంపీపీ: ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**ముఖ్యమంత్రి పెద్దన్నగా చెప్పుకుంటున్న మాజీ ఎమ్మెల్యే..!**

**పర్వతాపూర్ వివాదాస్పద స్థలాలు 2008లోనే కాంగ్రెస్ పాలనలో క్రమబద్ధీకరణకు ఎన్వోసీలు ఇచ్చిన రెవెన్యూ యంత్రాంగం.**

**ఇప్పుడు సీలింగ్ ల్యాండ్ అంటూ ?
మాజీ MLA సుధీర్ రెడ్డి రాజకీయ వేధింపులు..!**

**కాంగ్రెస్ పార్టీలో చేరాలని కార్పోరేటర్లను ఎంపిక చేసుకొని మరీ కూల్చివేతలు..!**

**కాంగ్రెస్ నాయకుల కొమ్ముకాస్తున్న అధికారులు..!**

**ప్రజాపరిపాలన పేరుతో పేద ప్రజల ఆస్తులను కొల్లగొట్టుతున్న ముఖ్యమంత్రి బంధువులు..!**

**కమీషన్ల కక్కుర్తి గా పేరొందిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కట్టడి చేయకపోతే ఆరు నెలల్లో రేవంత్ రెడ్డి తన గొయ్యిని తానే తొవ్వుకునుడు ఖాయం..!**



వాయిస్ టుడే న్యూస్, జులై 13 ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ లో సర్వే నంబర్ 1 లో పేద ప్రజలకు చెందిన కూల్చివేసిన ఇండ్లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పోరేషన్ నుంచి అన్ని అనుమతులూ తీసుకున్న ఇండ్లను రెవిన్యూ యంత్రాంగం దారుణంగా కూల్చివేయడం సహించరాని విషయమన్నారు.

గతంలో ఇదే రెవిన్యూ అధికారులు పర్వతాపూర్ స్థలాలను క్రమబద్ధీకరణ చేసి ఇప్పుడు కూల్చివేతలకు రావడం లో అంతర్యమేమిటని సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. కమీషన్లకు కక్కుర్తి పడిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ లో చేరని కార్పోరేట్లను టార్గెట్ చేసుకొని మరీ ఎంపిక చేసుకొన్న ఇళ్లను కూల్చివేసారని ఆయన మండిపడ్డారు. పర్వతాపూర్ సర్వే నంబర్ 1లో 30 ఏండ్ల కిందటే ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్న వాటిని 2008లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రభుత్వంమే క్రమబద్ధీకరణ చేసిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి ఉంటే రెవెన్యూ అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడంతోనే మున్సిపల్ పర్మిషన్ తీసుకొని లోన్లు తీసుకుని నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసిన అధికారులను సస్పెండ్ చేయాలని సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేర పేద ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం సామూహిక దాడులకు పాల్పడుతుందనడానికి పర్వతాపూర్ కూల్చివేతలే నిదర్శనమని ఆయన అన్నారు. ఇక రేవంత్ రెడ్డి సర్కార్ మరో ఆరు నెలల్లో ముగింపు పలకడం ఖాయమన్నారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికి తగిన మూల్యం చెల్లించక తప్పదని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.



## ప్రభుత్వ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలి

### టౌటా అధ్యక్షులు ప్రొఫెసర్ జి మల్లేశం

సికింద్రాబాద్, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్(టౌటా) అధ్యక్షులు ప్రొఫెసర్ జి. మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లేశం మాట్లాడుతూ ఉద్యోగ పదవి విరమణ వయోపరిమితి వయస్సును 65 సంవత్సరాలకు పెంచడం, ఆర్.ఎస్.పి- 2016 (యుజిసి) పెండింగ్ బకాయిల చెల్లింపుల విషయమూ, అన్ని యూనివర్సిటీలలో ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్, యూనివర్సిటీ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు ప్రయోజనాలను అందజేయాలనీ, వివిధ విశ్వవిద్యాలయాల సమస్యలు (సిఏఎస్, తెలంగాణ విశ్వవిద్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న సిఏఎస్ ప్రమోషన్‌లు, ఓయూ సిపిఎస్/ఓపిఎస్, ఏఐసిటిఈ/ యు జి సి మార్గదర్శకాల క్రమబద్ధీకరణ) వంటి అన్ని సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో టౌటా అధ్యక్షులు ప్రొఫెసర్ జి. మల్లేశం, ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు (వర్కింగ్), ప్రొఫెసర్ సరస్వతమ్మ (టిఎంవి), ప్రొఫెసర్ బి. మంగు (ఓయూ), డాక్టర్ వనజ ఉదయ్ (పి ఎస్ టి యు), ప్రొఫెసర్ సైదా నాయక్, ప్రొఫెసర్ మాధవి కుమారి (జేఎన్టీయూహెచ్), డాక్టర్ ప్రశాంతి , డాక్టర్ ఎం. మధు (ఎం జి యు), పాల్గొన్నారు.

## నిరుద్యోగ ద్రోహి కేటీఆర్: చనగాని దయాకర్



సికింద్రాబాద్, జూన్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): పదేళ్లు అధికారంలో ఉండి ఉద్యోగాలు కల్పించకుండా విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిన కేటీఆర్ నిరుద్యోగ ద్రోహి అని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ పేర్కొన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద చనగని దయాకర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్యుఐ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేసి పిఎస్ కు తరలించారు. ఈ సందర్భంగా చనగాని దయాకర్ మాట్లాడుతూ గడిచిన పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు గుర్తుకురాని నిరుద్యోగులు ఇప్పుడు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, గ్రూప్1, గ్రూప్2, డీఎస్సీ ఉద్యోగాలకు భారీ మొత్తంలో భర్తీ జరుగుతుందని తెలిపారు. అసలైన నిరుద్యోగులు లైబ్రరీలో మౌనంగా ప్రిపేర్ అవుతున్నారని చెప్పారు. అలాంటి వారికోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కొంతమంది కేటీఆర్ ముఠా సభ్యులు నిరుద్యోగ ముసుగు వేసుకొని, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ నిరుద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓయూ వేదికగా జాబ్ క్యాలెండర్ విడుదలతో నిరుద్యోగులతో కలిసి ముఖ్యమంత్రికి సన్మానం చేస్తామన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎన్ఎస్యూఐ నాయకులు మేడ శ్రీను, వినయ్ తదితరులు ఉన్నారు.

## గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించుకోవాలి: ప్రొఫెసర్ కోదండరాం




సికింద్రాబాద్, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి ఒక్కరు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించుకోవాలని తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సూచించారు. గ్రామ భారతి 28 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గ్రామ భారతి, ఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తార్నాక విజయపురి కాలనీలోని మర్రి కృష్ణా రెడ్డి హాల్లో వివిద రకాల గ్రామీణ ఆధారిత ఉత్పత్తులతో మూలం సంత పేరుతో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరై మూలం సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల వారు విక్రయించుకునేందుకు, దళారులను దూరంగా చేసేందుకు ఇలాంటి సంత ఎంతో ఉపయోగ పడుతుందని నిర్వాహకులను అభినందించారు. ఈ సంతలో గో ఆధారి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, దేశీ విత్తనాలు, మిల్లెట్ ఉత్పత్తులు, ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులను ఉంచారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా రజ్మాతా ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ భారతి గౌరవ అధ్యక్షులు పాలాది మోహనయ్య, కార్యదర్శి మోహన్, సభ్యులు రాజమౌళి, మదన్ గుప్త, మల్లేషం, బొమ్మకంటి మల్లేషం, దోనూరి రాము, ఏవి.రావు, సుబ్రహ్మణ్యంరాజు, రంగారావు, నరేందర్, సునంద, రజిత తదితరులు పాల్గొన్నారు.



## చిల్కానగర్ లో క్లాసిక్ మటన్ అండ్ చికెన్ షాప్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిలుక నగర్ డివిజన్లోని ప్రధాన రహదారిలో పోచమ్మ ఆలయం పక్కన క్లాసిక్ మటన్ అండ్ చికెన్ షాపును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహమ్మద్ షర్ఫుద్దీన్,సన్స్ ఎండ్ గౌస్, జాంగిర్ ,అబ్బాస్ కలిసి మటన్ అండ్ చికెన్ షాప్ ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని ,యువత ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకున్న జాంగిర్ అండ్ సన్స్ ని ఎమ్మెల్యే అభినందిస్తూ ప్రజలకు నాణ్యమైన అందుబాటులో ఉండే ధరలకు మటన్ అండ్ చికెన్ని అందించాలని కోరుతూ వారికి మరొకసారి నూతన షాపు శుభాకాంక్షలు తెలుపుతూ ఇటువంటి షాపులు మరెన్నో ఏర్పాటు చేసి అంచలంచెలుగా ఎదగాలని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మైనారిటీ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,డిసిసి అధ్యక్షుడు అండేం సంజీవ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. రాజపేట మండలంలోని జాల,చల్లురు,పారుపల్లి,కుర్రారాం,దూదివెంకటపురం,సోమారం,వివిధ గ్రామాల నుండి సుమారు ఐదు వందల మంది కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.రాజపేట మండల కేంద్రనికి చెందిన రేగు సిద్ధులు, చల్లురు గ్రామానికి చెందిన గాళ్ రెడ్డి,పారుపల్లి నుండి జ్యోతి ప్రవీణ్,జాలా గ్రామం నుండి గొల్లపల్లి రాం రెడ్డి, కుర్రారాం నుండి పాండవుల భాను ప్రకాష్,దూది వెంకటాపురం గ్రామం నుండి నక్కిర్తి కనకరాజూ, సోమారం గ్రామం నుండీ జంపయ్య వీరి ఆధ్వర్యంలో సుమారు 500మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.



## ఆగష్టు 4న చెంగిచర్లలో బోనాల జాతర

వాయిస్ టుడే న్యూస్, జులై 13 బోడుప్పల్ : బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి చెంగిచర్ల గ్రామ పెద్దల ఆధ్వర్యం లో శనివారం నాడు శ్రీ పోచమ్మ దేవాలయ ప్రాంగణం లో పెద్ద మనుషులు అందరూ కలిసి ఆగష్టు 4వ తేదీన బోనాల పండుగ ను జరుపుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, చెంగిచర్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్,కో అప్షన్ మెంబెర్ రంగా బ్రమన్న గౌడ్, మాజీ వార్డు సభ్యులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివ శంకర్, గ్రామ పెద్దలు కొత్త గోపాల్ గౌడ్,కొత్త విక్రం గౌడ్,కుర్రి మహేష్,సోమేష్ యాదవ్,ఎర్రుపల ఆశోక్,ల తో పాటు కాలనీ ల ప్రతి నిధులు, వివిధ కులాల నాయకులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి రెండు మొక్కలు

### కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం

వాయిస్ టుడే న్యూస్, జూలై 13 మేడిపల్లి : తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి రెండు మొక్కలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ల పెద్దలు మహిళ సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి

**క్రీడా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్**

ఎల్బీనగర్ జూలై 13 (వాయిస్ టుడే) తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా శివసేనా రెడ్డి గబాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ హాజరయ్యారు. శివసేనా రెడ్డి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ పాత్ర ఎంతో కీలకపాత్ర పోషించింది అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ యువత కీలకపాత్ర పోషించారన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసిన నాయకులకు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశాలు రాలేదని, అలాంటి వారందరినీ గుర్తుంచుకొని నామినేటెడ్ పోస్టులలో ప్రభుత్వం తగిన అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. దేశంలో 35% యూత్ ఉందని, వారందరిని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో స్టేడియాలన్నీ రాజకీయ , ప్రైవేట్ ఈవెంట్స్ కార్యక్రమాలకే పరిమితమయ్యాయని, క్రీడాకారులను ప్రోత్సహించలేదని విమర్శించారు. కానీ శివసేనా రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా క్రీడా కేంద్రాలన్నీటిని సద్వినియోగం చేసుకుంటూ .. యువతను మెరుగైన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రూపాయలు రూ .2 కోట్ల చొప్పున పలు జిల్లాలలో క్రీడా స్టేడియాలు కట్టించినట్టు మధుయాష్కి గౌడ్ వివరించారు. గ్రామాలలో కూడా క్రీడలను అభివృద్ధి చేయాలని, యువతను క్రీడల వైపు మళ్లించాలని సూచించారు.

## పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



కాచిగూడ:- జూలై 13బీ( వాయిస్ టూ డే) ఆర్.కె.కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఫిల్మ్ డైరెక్టర్ డాక్టర్ రంజిత్ కుమార్ అబ్బాయి విశ్వక్సేన మొదటి పుట్టినరోజు సందర్భంగా బసవ తారకం హాస్పిటల్ వద్ద 400 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం రంజిత్ కుమార్ మాట్లాడుతూ..తన కుమారుడి పు ట్టిన రోజు వేడుకలను పురస్కరిం చుకొని బసవతారకం హాస్పిటల్ వద్ద అన్నదాన కార్య క్రమం జరు పుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్కే కళా ఫౌండేషన్ సాంస్కృతిక సంస్థ అధినేతగా, ఫిల్మ్ డైరెక్టర్ గా రాణిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజల్లో చైతన్యం తీసు కువస్తూ సామాజిక సేవా కార్యక్రమా ల్లో పాల్గొంటూ ఇప్పుడున్న యువత కు ఆదర్శంగా నిలుస్తూ సామాజిక సేవా చేయాలని ఆయన కోరారు.పుట్టిన రోజు వేడుకలకు వేలకు వేలు ఖర్చు పెట్టి పెద్ద పెద్ద ఖర్చు పెట్ట టం కంటే నిరుపేదలకు ఒక పూట మంచిగా భోజనం పెట్టటం ఉత్తమం అని రంజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్టులు, మేనేజర్ మధు, ప్రొడ్యూసర్ విజయ్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి శనివారంరోజు ఉదయం గుండె పోటుతో మృతిచెందారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గుండాల మండలం మరిపడిగ గ్రామంలో అమరావతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరావతి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనవేత్రం
హైదరాబాద్
ఆదివారం, 14 జూలై 2024

## బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా అంబటి సునీల్, వెంకటేశ్వర్ రెడ్డి నియామకం



బాలానగర్‌బీ జులై 13(వాయిస్ టుడే) బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ కు సంబంధించిన కొన్ని విషయమ అసోసియేషన్ ముందుకు తీసుకురావాలనిబి ఎంఎస్ ఐ ఏ సభ్యులు నిర్ణయం చేసుకోవడం జరిగిందని అన్నారు. బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులకు పారిశ్రామిక అభివృద్ధి కోసం స్థలం కేటాయించాలని కోరుతూ గత ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని, మా విన్నపాన్ని దృష్టిలో పెట్టుకుని అప్పటి ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దీనిపై అందరం కూర్చుని సానుకూల వాతావరణంలో చర్చించుకుని అందరినీ కలుపుకుని కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో అసోసియేషన్ సభ్యులు కూర్చుని పలుమార్లు అన్ని విషయాల్లో చర్చించడం జరిగింది. పరిశ్రమ స్థాపన కోసం తీసుకున్న స్థల అభివృద్ధి విషయమై ఆనాటి ప్రభుత్వం పరిశ్రమ పాలసీ క్రింద స్పెషల్ సర్వీస్ వెహికల్ ద్వారా కేకేబి అనే సంస్థను ఏర్పాటు చేశామని అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల పాలసీలో మార్పులు చేసి నేరుగా ప్రభుత్వమే పరిశ్రమ కోసం కేటాయించిన స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని, కావున అప్పుడు ఏర్పాటు చేసిన కేకేబీ సంస్థ అవసరం ఇప్పుడు లేదు అందుకని కేకేబీ సంస్థను రద్దు చేస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు నిర్ణయం తీసుకుంది ఇకపై బి.ఎం.ఎస్.ఐ ఏ లోని సభ్యులు ఏ విషయమైనా ఏకగ్రీవ తీర్మానించిన ఆమోదించిన తరువాత అట్టి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాం సభ్యులను అందరం కలిసి కొత్త కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. కొత్త కమిటీలో అధ్యక్షులుగా అంబంటి సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా టి.వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా అలెక్స్ తో పాటు ఇతర సభ్యులను నియమించుకోవడం జరిగిందని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నేత పాపిరెడ్డి నగర్ చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పిచే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు



కూకట్ పల్లి, జులై 13(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం టిపీసీసీ అధ్యక్షులు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో వారి చేతుల మీదుగా పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర స్థానిక పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కిపూడి గాంధీ శేరిలింగంపల్లి పరిలో అభివృద్ధే లక్ష్యంగా దాన్ని ముఖ్య అంశంగా భావించి కాంగ్రెస్ లో చేరారని, అదేవిధంగా తాము కూడా పాపిరెడ్డి నగర్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ లో చేరామని తెలిపారు.

## రాష్ట్ర స్పోర్ట్స్అథారిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన కె. శివసేనారెడ్డికి శుభాకాంక్షలు

### కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్



కూకట్ పల్లిబీ జులై 13(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా గచ్చిబౌలి స్టేడియంలో పదవి బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె .శివ సేనా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ జిట్టా సునీల్ కుమార్ హార్థిక శు భాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి రాహుల్ సింగ్ చౌహాన్ మరియు భాస్కర్, గిరి, ప్రభు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఆర్మీ సెల్ అధ్యక్షులుగా నీల చంద్రం

వాయిస్ టుడే జూలై 13 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా బీజేపీ ఆర్మీ సెల్ అధ్యక్షులు గా రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం ను నియమించారు..సిద్దిపేట లో జిల్లా పార్టీ కార్యాలయంలో నీల చంద్రం కు జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి నియామక పత్రం అందించారు. ఆర్మీ జవాన్ గా 18 ఏళ్ళు దేశం కోసం పనిచేసిన నీల చంద్రం ఇటీవల పదవీ విరమణ చేశారు..అనంతరం ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు..సైనికునిగా పనిచేస్తూనే గజ్వేల్ లో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేసి ఎంతో మంది యువకులకు శిక్షణ అందించి ఆర్మీ లో అవకాశం కల్పించారు..తనపై నమ్మకం తో జిల్లా ఆర్మీ సెల్ అధ్యక్షుడు గా అవకాశం కల్పించడంపై ఎంపీ ఎం రఘునందన్ రావు కి, జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి కి, జిల్లా కార్యదర్శి విభూషన్ రెడ్డికి, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా గౌడ్ కి, బీజేపీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఆర్మీ కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

### ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నేతలు



శేరిలింగంపల్లి, జులై 13(వాయిస్ టుడే) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు మొవ్వా సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, మోహన్ గౌడ్ మరియు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. గత ఏడు నెలలుగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటపడిందని, కాంగ్రెస్ పార్టీ లో చేరితే అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులకు పెద్ద పీట వేయాలని, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు, చెరువుల సుందరికరణ, పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తియ్యేలా చూడలని, పెండింగ్ లో ఉన్న ఫ్లై ఓవర్ ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని అన్నారు. అదేవిధంగా మియాపూర్ నుండి బెల్ వరకు ట్రాఫిక్ నివారించడానికి ఒకే పిల్లర్ మీద మెట్రో ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టేలా చూడలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే పనులు జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపినట్లు గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు , మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## కల్యాణ లక్ష్మి నీ జాడ ఎక్కడ?

### పేద,మధ్య తరగతి వారిని ఇబ్బంది పెడుతున్న అధికారులు

### చెక్కు లు వచ్చిన పంపిణీ చేయని అధికారులు

### అధికారులను ఆపుతుంది ఎవరు?

### ఎం ఎల్ ఏ ఎప్పుడొస్తారు?.. చెక్కులు ఎప్పుడిస్తారు?




సూర్యాపేట, జూలై13 వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట నియోజకవర్గం లో లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబ్బరక్ చెకులు వచ్చిన కార్యాలయంలో మురుగుతున్నా.. కానీ లబ్ధి దారులకు ఇవ్వటం లేదు. సుమారు 9 నెలల నుండి ఇదే పరిస్థితి నెలకొంది. పలుమార్లు ఎలక్షన్ కోడ్ ఉన్నా, అయ్యాక కూడా ఇవ్వకపోవడం శోచనీయం.స్థానిక ఎమ్మెల్యే .. చేక్కులు ఏప్పుడిస్తారా? అని 363 మంది లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చేక్కుల కోసం ఎదురుచూస్తున్నారు.. స్థానిక ఎం ఎల్ ఏ , ఎవరు చెక్కులు ఇవ్వాలని అధికారుల అయోమయం లో లబ్ధి దారులు నష్ట పోతున్నారు.ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి,లబ్ధి దారులు కు చెక్కు లు పంపిణీ చేయాలి అని ప్రజలు కోరుతున్నారు.

## వయ్యారి భామ మొక్కలను నిర్మూలించరా!



సూర్యాపేట, జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి.) కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ప్రభుత్వాలు అని చెప్పుకుంటూ, రైతుల ప్రాణాంతకమైన, క్యాన్సర్ కు కారకమైన వయ్యారిభామ కలుపు మొక్కలను నివారించటంలో పూర్తిగా విఫలమైనాయని రైతులు, రైతు సంఘం నాయకులు నుండి అనేక విమర్శలు వస్తున్నాయి. పొలం గట్లపై, మొలిచే ప్రాణాంతకమైన మొక్కల నుండి రైతులను కాపాడాలని కోరుతున్నారు. పొలంగట్లపై నడిచే సమయంలో మొక్కలు శరీరానికి తగిలితే దురదలు ,దద్దుర్లు వస్తాయని పలువురు రైతులు తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం వయ్యారిభామ మొక్కల నివారణకు నిధులు కేటాయించినప్పటికీ పూర్తిగా అంతరించిపోలేదని ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాణాంతకమైన వయ్యారిభామ మొక్కలను నివారణకు చర్యలు చేపట్టాలని రైతులు, రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.



## వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరం

కోదాడ ,జులై13 (వాయిస్ టుడే ప్రతినిధి) నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు నాన్ కట్టు గ్రామాలలో, బావులు బోర్ల కింద వానాకాలం వ్యవసాయ పనులు గత వారం రోజులుగా ముమ్మరంగా సాగుతున్నాయి. సాగర్ కు నీ రు వస్తుందనే ఆశతో రైతులు వానాకాలం ప్రారంభించి, విత్తనాలు ఎరువులు,సిద్ధం చేసుకుంటున్నరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతుల పెట్టుబడుల కోసం రైతు సహాయం విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

## గజ్వేల్‌లో నవోదయ మోడల్ పరీక్ష



వాయిస్ టుడే జూలై 13 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ విద్యార్థి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు శ్రీ చైతన్య కోచింగ్ సెంటర్ అని సంస్థ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి అన్నారు గజ్వేల్ శ్రీ చైతన్య కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ లోని విశ్వతేజ జూనియర్ కళాశాలలో 4,వ తరగతి,5 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జులై 14 ఆదివారం ఉదయం 10 గంటలకు నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే మరిన్ని వివరాల కోసం 8885250645 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి



కూకట్ పల్లి, జులై 13(వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారందరికీ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సూచనలతో శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, దీని మూలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలాంటి ఇబ్బంది కలగదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి దశలవారీగా పదవులు వస్తాయని, ఇతర పార్టీ నేతలు చేరినంత మాత్రాన గత కొన్నేళ్ల నుండి ఉన్న కాంగ్రెస్ నేతలకు పదవులు రావని అపోహ ఉండకూడదని ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరు చేరినా కొత్త పాత కలయికతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని, ఆ దిశలోనే క్రింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని మరోరకంగా అపోహతో పడకూడదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారధిగా ఉండి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను, శ్రేణులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, తూము వేణు, సంజీవరావు, మేకల మైకల్, లక్ష్మణ్ వైస్ చైర్మన్ మాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సునీల్ యాదవ్, రాఘవేంద్రరావు, పుష్పా రెడ్డి, విట్టల్ రెడ్డి, తూము సంతోష్ కుమార్, దిండి అరవింద్ రెడ్డి, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, ఫణీంద్ర కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, మొయినుద్దీన్, రమేష్ ముదిరాజ్, మధు గౌడ్, మేకల రమేష్ కుమార్, రాజేంద్ర కుమార్, చున్ను భాష , మస్తాన్ రెడ్డి, సోషల్ మీడియా శేఖర్, సచిన్ పటేల్, నాగమల్లేశ్వరరావు, శివ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాపురం బైపాస్ నుండి బండపాలెం బ్రిడ్జి వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి

**సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రైతులకు తీవ్ర ఇబ్బంది**

కోదాడ,జులై 13: (వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ పట్టణ పరిదిలోని తమ్మర,బండపాలెం,అల్వాలపురం, అశోక్ నగర్,దుర్గాపురం గ్రామాల పరిధిలోని రైతులందరు బైపాస్ రోడ్డుకు అక్కడ పంట పండించుకునే రైతులు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ రైతులు అయినప్పటికీ పొలాలకు మంచి రేటు వస్తుందని బైపాస్ రోడ్డుకి వారి పొలాలను తక్కువ రేట్ కి త్యాగం చేస్తే అదే రైతులు వారి పొలాలకు వెళ్లడానికి ఈరోజు సర్వీసులు రోడ్డు లేకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని శుక్రవారం సాయంత్రం హైదరాబాదులో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,ఎంపీ రఘునందన్ రావు లను వారి కార్యాలయంలో కోదాడ రైతులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దుర్గాపురం బైపాస్ నుండి ఖమ్మం రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు మా యొక్క రైతుల పొలాలలో నుండి వెళ్లినది అదే రైతులకు ఈ రోజు సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు



విన్నవించుకున్నా వారు పరిశీలిస్తామని చెబుతున్నారు కానీ ఫలితం శూన్యం అని అన్నారు.ఇక్కడ సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన రైతులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునే పరిస్థితి ఉన్నదని అన్నారు.జాతీయ రహదారి నెం.365A తమ్మర,బండపాలెం,అల్వాలపురం గ్రామాల నుంచి వెళుతున్నది.మా గ్రామాల వద్ద జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డు నిర్మాణము చేయకపోవడం వలన మా వ్యవసాయ భూములకు రాకపోకలు సాగించాలంటే కష్టముగా ఉన్నది.మా గ్రామాల వద్ద సర్వీస్ రోడ్డు ఏర్పాటుచేస్తే మా ఇళ్ళ నుంచి వ్యవసాయ భూముల వద్దకు రాకపోకలు సాగించేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది.సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన మేము 5 నుంచి 6 కిలోమీటర్లు తిరిగిరావాల్సి వస్తుంది. కావున కేంద్ర మంత్రులు మా యొక్క వినతి పత్రాన్ని పరిశీలించి మాకు సర్వీస్ రోడ్డు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోతురాజు హరికృష్ణ,గొట్టేముక్కుల కోటి నారాయణ,వేముల దాసు,అలవాల నాగేశ్వరరావు, పోతురాజు కోటయ్య,పసుపులేటి గోవిందు,కంబాల అప్పారావు,సన్నె రామకృష్ణ,బిజెపి కోదాడ నియోజకవర్గం కన్వీనర్ కనగాల నారాయణ,నూనె సులోచన,ఎం వెంకటేష్ బాబు రైతులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి**

వాయిస్ టుడే ప్రతినిధి జూలై 14 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్లో హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ అక్కన్నపేట కోహెడ మండలాల ఏఐవైఎఫ్ జనరల్ బాడీ సమావేశం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజకుమార్ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లూరు ధర్మేంద్ర మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ హాజరైమాట్లాడారు ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐవైఎఫ్ దృష్టిసారించి పలు రకాల డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను అరికట్టడానికి పోరాట చేయాలనిపించారు అలాగే యువజన సమాఖ్య నిర్మాణం కోసం గ్రామాల్లో యువతను చైతన్య పరుస్తూ ఈ పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఉద్యమాల నిర్మించాలని ఆయన సూచించారు ఈ ప్రభుత్వాలు యువతకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తక్షణమే మెగా డీఎస్సీనిర్వహించాలని ప్రభుత్వ పరమైన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం ఈ సమావేశం హాజరైనటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి మండపం మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో ఎలాంటి జీవనోపాధి లేక యువత నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్నారని దీనికి సంబంధించి ఈ హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమ నెలకొల్పి ఇక్కడ ఉన్నటువంటి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు మెట్ట ప్రాంత యువత చెడు దారి పట్టకుండా ప్రభుత్వం ద్వారా చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపడుతూ ఈ ప్రాంత మంత్రి యువత వైపున తర్వాత తీసుకోవాలని కోరారు సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రతిక్షణం పోరాటం చేయాలని యువజన సంఘాల కార్యక్రమాలు ఎప్పటికప్పుడు కొత్తదనంతో కూడిన సమస్యలను పాలకుల దృష్టికితీసుకువెళ్లి సమస్యను పరిష్కారం కోసం ప్రయత్నించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు గడిపేమల్లేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడల వనిష్ ముంజ గోపి బిచ్చల శ్రీనివాస్ కందుకూరి అత్తయ్య రాయకుండా మంజుల మాచర్ల శ్రీనివాస్ అభిలాష్ అంకిత్ రేవతి రజిత స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## మర్కుక్ మండలంలో వివిధ వ్యాపారస్తులు కమిటీ ఏర్పాటు

వాయిస్ టుడే జూలై 13 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా,మర్కుక్ మండల్, మర్కుక్ మండలంలో వివిధ వ్యాపారుల యాజమాన్యం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. చిరు వ్యాపారుల సముదాయంలో షాప్స్ అసోసియేషన్ మండలి ఏర్పాటు చేయగా పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరిమైపాల్ ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు ఉప్పరి మైపాల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుకాణాల యాజమాన్యానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కొనియాడారు అదే విధంగా తమకు ఎటువంటి ఆపద వచ్చిన సకాలంలో పరిష్కరిస్తానని తమ వంతు సహాయాన్ని కూడా చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో వివిధ దుకాణాల షాప్స్ యజమానులు, రాళ్ల బండి ఆంజనేయులు, మర్క నాగరాజు, చేబర్తి రాజు, స్టూడియో నరసింహులు, లింగని బిక్షపతి, దుబ్బాసి బాలకృష్ణ, రాజు, బత్తిని ప్రభాకర్, పాల్గొనడం జరిగింది.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి సేవ

**భక్తులకు అన్నదానం చేసిన రామశేఖర్ రెడ్డి, శివ కుమారి దంపతులు**



షాద్‌నగర్ /వాయిస్ టుడే /జులై 13: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు పట్టణంలోని న్యూ రాఘవేంద్ర కాలనీకి చెందిన ఎస్. రామశేఖర్ రెడ్డి, శివ కుమారి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన రామశేఖర్ రెడ్డి శివకుమారి దంపతులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపి పూలమాలతో సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, బచ్చన్న, కిషన్ నాయక్, రాఘవేందర్, సుప్ప నర్సింలు, శ్రీనివాస్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి లాంటి మత్తు పదార్థాలను కనిపెట్టడానికి పోలీస్ జాగిలాలతో తనిఖీలు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 13)జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన రెండు పోలీస్ జాగిలాలతో జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు వ్యాపార సముదాయాలలో నిత్యం తనిఖీలు చేపట్టడం జరుగుతుంది.జిల్లా డాగ్ స్క్వాడ్ లోని పోలీస్ జాగిలాలైన రీనా,గ్రేసీలు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణను పొందడం జరిగింది.గంజాయి ఇతర మత్తు పదార్థాలను కనిపెట్టడంలో ఈ రెండు జాగిలాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలియజేశారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,విక్రయిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.




## లయన్స్ సేవా కార్యక్రమము

తొర్రూర్ జూలై 13 వాయిస్ టూడే: లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి పిఎంజెఎఫ్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించు కొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యం లో తొర్రూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగుల కు,(ఓపి) వైద్యం కోసం వచ్చిన పేద ప్రజలందరి కి బ్రెడ్ మరియు వివిధ రకాల పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ఉపాధ్యక్షుడు లయన్ బుధారపు శ్రీనివాస్ అధ్యక్షత వహించ గా,ముఖ్య అతిథులు గా చార్టర్ ప్రెసిడెంట్ కందగట్ల సోమశేఖర్,జోనల్ చైర్మన్ లయన్ రేగూరి శ్రీదేవి,జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ రేగూరి వెంకన్న,లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ చిలకమారి రామచంద్రయ్య ట్రెజరర్ లయన్ తల్లాడ హీరాధర్,క్లబ్ సభ్యులు లయన్ బిజ్జాల సోమన్న,లయన్ కొండ్లె ఉమేష్,లయన్ పుప్పాల రవీంద్ర ,లయన్ కూరపాటి జగన్, లయన్ చిలకమారి భాస్కర్,లయన్ పారిపల్లి శ్రావణ్,ఆస్పత్రి డా.నందనదేవి వారి సిబ్బంది,పెద్దవంగర లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ సిరి శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## భారతీయ సాంప్రదాయ వస్త్రధారణకు పెట్టింది పేరు రామ్ రాజ్ కాటన్

**సూర్యాపేటలో నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయడం అభినందనీయం**

**సూర్యాపేటలో రామ్ రాజ్ కాటన్ నూతన షోరూంను ప్రారంభించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

సూర్యాపేట ,జూలై 13(వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ సాంప్రదాయ వస్త్రధారణకు పెట్టింది పేరు రామ్ రాజ్ కాటన్ అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రాజ్ కాటన్ నూతన షోరూమ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రామ్ రాజ్ కాటన్ అందించే వస్త్రాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని అన్నారు. రామ్ రాజ్ కాటన్ వస్త్రాల కొరకు చాలామంది హైదరాబాద్ వంటి మహానగరాలకు పని కట్టుకొని వెళుతుంటారని అన్నారు. అలాంటి వినియోగదారులకు దూరాభారాన్ని తగ్గించేందుకు సూర్యాపేటలోనే రామ్ రాజ్ కాటన్ బ్రాంచిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని యాజమాన్యానికి సూచించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రామ్ రాజ్ కాటన్ నూతన షో రూమ్ ను పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, కౌన్సిలర్ వేములకొండ పద్మ, యెల్లె వెంకన్న, అనసుర్య పాల్గొన్నారు.

## భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు

**రామకోటి రామరాజు సేవలు అమోఘం**

**కృష్ణాలయ అధ్యక్షులు యెలగందుల రాంచెంద్రం**




వాయిస్ టుడే జూలై 13 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట్ జిల్లా గజ్వేల్ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు, స్వామి శేషవస్త్రాలను శనివారం నాడు కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం బాలమణి దంపతులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకోటి రామరాజును కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్రం ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నాడు. నేడు రామకోటి రామరాజు రామ నామమే ఎక లక్ష్యంగా భావించి చేస్తున్న సేవ అమోగమన్నాడు. అయన సేవకు భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం ఆనందంగా ఉందన్నాడు.

## వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు



సూర్యాపేట ,జూలై 13(వాయిస్ టుడే ప్రతినిధి): వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేద మహిళలకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని బాలాజీ ఫంక్షన్ హాల్లో నూతన పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీమంతాలు నిర్వహించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ గోరింటాకు మహోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి మాట్లాడుతూ గర్భవతి అయిన మహిళలకు శ్రీమంతం వేడుక ఎంతో ఆనందం కలిగించడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. వాసవి వనీత క్లబ్ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా ఎన్నో సేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పలువురు దాతలను సన్మానించారు. కోలాటాలు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి నేషనల్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య జాయింట్ సెక్రెటరీ బిక్కు మల్ల కృష్ణ. ఐపిసి గుండా ఉపేందర్ వనిత క్లబ్ ఆర్ సి గు%శీ%డా సుధా మాధురి వాసవి క్లబ్ జెసి పసుపర్తి కృష్ణమూర్తి ఐపిసిలు తల్లాడ సోమన్న రాచకొండ శ్రీనివాస్ ఆర్సీలు మిరియాల వెంకటేశ్వర్లు మిట్టపల్లి రమేష్, బెల్దే శ్రీనివాస్ గునుగుంట్ల విద్యాసాగర్, వాసవి వనిత క్లబ్ సెక్రటరీ వెంపటి విజయ ట్రెజరర్ నల్లపాటి రమాదేవి ఫాస్ట్ ప్రెసిడెంట్లు, అన్ని క్లబ్బుల ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్లు,దాతలు, 500 మహిళలు పాల్గొనడం జరిగింది.

## మొదలైన ఆషాడ పాండురంగ స్వామి ఉత్సవాలు



వాయిస్ టుడే జూలై 13 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామంలో శ్రీ పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు ఈనెల 16, 17,18 వ తేదీలలో జరగనున్నాయి.ఈ ఉత్సవాలని ఆశ్రమ పెద్దలు గురువులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల విఠల్ శర్మ, అప్పల రసరాజ శర్మ,మదునూరి వెంకటరామ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి అని అన్నారు. శనివారం రోజున శ్రీ శ్రీ యతీవర భావానంద భారతి స్వామి పాదుక పూజ అభిషేకం,పుష్పార్చన పూజలు చేయడం జరిగిందన్నారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి 17వ తేదీ రోజున తొలిఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి విశిష్ట పూజలు అఖండ భగవనామము కార్యక్రమాలు జరుగుతాయని పండితులు వెంకట రామశర్మ అన్నారు. దాదాపు 300 గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు రామనామ జపం చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు అని ఆలయ పండితులు చెప్పారు.18వ తేదీ రోజున ద్వాదశి అన్నపూజ అఖండ అన్నప్రసాద ఉతరణ కార్యక్రమం జరుగును అని ఆశ్రమ పూజారులు తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 14 జూలై 2024

## తెలంగాణ అభివృద్ధికై శ్రమిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి: డాక్టర్ రామకృష్ణ



వాయిస్ టుడే, హనుమకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్నారని హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కి డా. రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల కుప్పలను చేసింది . కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజా పాలనే తన లక్ష్యంగా శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రేవంత్ రెడ్డి గారి తోనే సాధ్యం. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో జిల్లా అధ్యక్షులు మరియు పశ్చిమ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి దిశగా రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఆయన సూచన మేరకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో గత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల్లో ఉంటూ ప్రశ్నించే గొంతుకగా వారు చెప్పిన సూచనలు అనుసరిస్తూ ప్రతి ఒక్క పార్టీ కార్యక్రమంలో పాల్గొని ఎన్నో కేసులు పెట్టిన భయపడకుండా ఎదురు నిలిచి నాయిని రాజేందర్ రెడ్డి అడుగులో అడుగై నడిచి సీఎం రేవంత్ రెడ్డి సూచించిన సలహా మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా పాల్గొ నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ప్రతి రోజు అహర్నిశలు బడుగు బలహీన వర్గాలకు చేరువలో ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ ఎన్నికల్లోను మరియు పార్లమెంటు ఎన్నికల్లో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో పాలు పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని రామకృష్ణ తెలిపారు. వరంగల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని రామకృష్ణ చెప్పుకొచ్చారు. నిత్యం ప్రజల్లో వుంటూ పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ కోసం ఇంకా అహర్నిశలు పని చేస్తానని డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు.



## వరంగల్ జిల్లా అభివృద్ధికి కృషిచేస్తా: ఎంపీ కావ్య

**నరేంద్ర మోడీ ఓటమి భయంతో పాలన సాగిస్తున్నారు**

**నితీష్ కుమార్, చంద్రబాబు చేతి కర్రల సహాయంతో మోడీ పాలన**

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

వాయిస్ టుడే, కాజీపేట: వరంగల్ ను ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళల కృషి చేస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం మడికొండ, సత్య సాయి కన్వెన్షన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభకు వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓరుగల్లు కోట నుండి ఎర్రకోటకు తనను పంపించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించిన వర్ధన్నపేట ప్రజలకు ఋణపడి ఉంటానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. నరేంద్ర మోడీ ఓటమి భయంతో పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

పాలనలో కాళ్లు విరిగిన మోడీ ఒక వైపు నితీష్ కుమార్ మరో వైపు చంద్రబాబు చేతి కర్రల సహాయంతో మోడీ నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల గడవు మరికొంత కాలం పెంచాలని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రాన్ని కోరడంతో గడువు పెరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్యను కార్యకర్తలు గజమాలతో ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ సంస్థ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, కాంగ్రెస్ పార్టీ జాతీయ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ అధ్యక్షులు దేవేందర్, నమిండ్ల శ్రీనివాస్, వస్కుల శంకర్, వస్కుల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణా కోర్సుల శిక్షకులకు నేర్చుకోవటానికి ఆసక్తి గల అభ్యర్ధుల నుండి ధరఖాస్తులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 13: సింగరేణి సేవాసమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2024-25 సంవత్సరం కు గాను సింగరేణి ఉద్యోగుల భార్యలకు, పిల్లలకు పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళలకు నిర్వహించే వివిధ వృత్తి శిక్షణ కోర్స్ లయిన టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం, ప్రీ ప్రైమరీ టీచర్ కోచింగ్ ఫ్యాబ్రిక్ పెయింటింగ్ లో 3 నెలల కాల పరిమితి కొరకు శిక్షణ ఇచ్చేందుకు అనుభవం, అర్హత కలిగిన శిక్షకుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి పి. సామ్యూల్ సుధాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. అదే విధముగా సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణా కోర్సులయిన టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం, ప్రీ ప్రైమరీ టీచర్ కోచింగ్ ప్యాబ్రిక్ పెయింటింగ్ లను నేర్చుకోవటానికి ఆసక్తి కలిగిన మహిళల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్ధులకు " ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ- హైదరాబాద్" వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునని తెలిపారు. అయితే ధరఖాస్తులను పరిగణలోకి తీసుకోవటంమాత్రం బ్యాచ్ కి ఉన్న పరిమితులకు లోబడి ఉంటుందని, ఒకవేళ బ్యాచ్ నిర్దేశిత సంఖ్య కన్నా ఎక్కువ ధరఖాస్తులు వచ్చినట్లయితే బ్యాచ్ పరిమితి ప్రకారం ఎంతమందికి శిక్షణ ఇవ్వగలమో, అంతమంధికి మాత్రమే అవకాశం కల్పించబడుతుంది అని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్ధులు దరఖాస్తు తో పాటు సంబంధిత సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి సింగరేణి హెడ్ ఆఫీస్ నందు గల కమ్యూనికేషన్ విభాగం లో ఈ నెల 20 వ తేదీ లోపు అందచేయ గలరు అని తెలిపారు.

# ఆస్తి కోసమే హత్య..

**మూడో భార్యకు ఆస్తి మొత్తం రాసిస్తాడనే నేపథ్యంలోనే హత్య..**

**బాడీగార్డ్ బాబాకు సుపారి**

**పాషవికంగా కమ్మరి కృష్ణ మర్డర్**

**మీడియా సమావేశంలో శంషాబాద్ డిసిపి రాజేష్**



షాద్ నగర్ /వాయిస్ టుడే /జులై 13: గుండెలపై ఎత్తుకొని ఆడించిన తండ్రి పాలిట కన్నకొడుకే కాలయముడయ్యాడు తన చేతికి మట్టి అంటకుండా సుపారీ ఇచ్చి మరి హత్య చేయించాడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కేకే ఫార్మ్స్ లో చోటు చేసుకుంది.శనివారం షాద్ నగర్ ఏసిపి కార్యాలయంలో హత్యకు సంబంధించిన వివరాలను శంషాబాద్ డీసీపీ రాజేష్ వెల్లడించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు కమ్మరి కృష్ణ చాలాకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పలు ఆస్తులు కలిగి ఉన్నాడని ఇందులో భాగంగా బండ్లగూడలోని కేకే కన్వెన్షన్, కమ్మదానం లోని కేకే ఫామ్ హౌస్ ఉందని, అయితే మృతుడు కృష్ణ మొదటి భార్య ఆమె పిల్లలను పట్టించుకోకుండా రెండో వివాహం చేసుకొని ఆవిడ మరణించిన తదుపరి మూడో వివాహం చేసుకున్నాడని తెలిపారు.. మూడో వివాహం చేసుకున్న పావని కి 16 నెలలు కుమార్తె జన్మించింది.. మూడవ భార్య పేరిట దాదాపు 16 కోట్ల విలువచేసే టెన్ మోర్ బిల్డింగ్, కేకే బిల్డింగ్ లను రిజిస్ట్రేషన్ చేశాడని తెలిపారు.. అయితే ఆస్తి విషయంలో మొదటి భార్య పెద్దకొడుకు శివ కృష్ణతో గొడవపడ్డాడని, కృష్ణను ఇలాగే వదిలేస్తే ఆస్తి మొత్తం రాసి ఇష్టడానే ఉద్దేశ్యంతో ఎలాగైనా కృష్ణ ను చంపాలని ప్లాన్ వేశాడని తెలిపారు.ఎలాగైనా తన కృష్ణను చంపాలని ప్లాన్ వేసిన కొడుకు శివకుమార్ కృష్ణ వద్ద పని చేసే అంగరక్షకుడు బాబా కు 25 లక్షలు,ఒక ఇల్లు ఇస్తానని ఆశ చూపాడు..ఇందుకు అంగీకరించిన బాబా రెండు లక్షలు తీసుకొని ఈ నెల 10 వ తేదిన సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు బాబా ,జీలకర్ర గణేష్ ఆలియస్ లడ్డు,ఇంకొక వ్యక్తి తో కలిసి కమ్మదనం లోని కేకే ఫార్మ్స్ కు చేరుకొని జీలకర్ర గణేష్,ఇంకొక వ్యక్తి ఇద్దరు కలిసి కమ్మరి కృష్ణ చేతులు వెనకకు పట్టుకోవడంతో బాబా తనతో పాటు తెచ్చుకున్న కత్తితో అతి క్రూరంగా గొంతు కోసి ,పొట్టలో పొడిచి చంపేశారని ఈ హత్య పై మృతుడు కమ్మరి కృష్ణ మూడోవ భార్య పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసి రెండు కార్లు,ఒక ద్వి చక్ర వాహనం,మూడు కత్తులు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని డీసీపీ రాజేష్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏసిపి రంగస్వామి,సీఐ లు విజయ్ కుమార్,రాంరెడ్డి తదితరులున్నారు.

## కామారెడ్డి ఐడి ఎఫ్ సి బ్యాంకులో ఫోర్జరీ సంతకంతో ఒక్క లక్ష డెబ్బై అరు వెయ్యిల రూపాయల మోసం

**ఐదున్నర తులాల బంగారంతో పట్టా పాసు బుక్కు తాకట్టు పెట్టిన రైతుకు బ్యాంక్ సిబ్బంది మోసం**



కామారెడ్డి బ్యూరో 13 జూలై వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐడిఎఫ్సి బ్యాంకులో దోమకొండ మండలం లోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన ధర్పల్లి జీవన్ ఖాతా నుండి, ఫోర్జరీ సంతకంతో ఇంకొకరి ఆ కౌంటు కు నెఫ్ట్ కొట్టిన వైనం నెలకొంది. రైతు జీవన్ రెడ్డికి, మెసేజ్ రావడంతో రైతు ఇది ఏంటి అని బ్యాంకుకు వెళ్లి ప్రశ్నించగా పొరపాటు జరిగిందని, ఇది బయట పెట్టొద్దని లక్ష రూపాయలు ఇస్తామని సెలవు దినం అయినప్పటికీ శనివారం పిలుచి ఒక్క లక్ష రూపాయలు డబ్బులు తీసుకోమంటూ బ్యాంక్ సిబ్బంది అనడంతో బ్యాంకులో ఉన్న నా ఐదున్నర తులాల బంగారం సంగతి ఏంటి అని ఆయన రైతు ప్రశ్నించడంతో సిబ్బంది తెల్ల మొఖం వేశారు. విషయం కామారెడ్డి జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఐడిఎఫ్సి అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్ ను వివరణ కోరగా, తప్పు జరిగిన వాస్తవం ఒప్పుకున్నారు. లక్ష రూపాయలు ఇస్తామని ఇది బయట పెట్టొద్దన, రైతుకు డబ్బులు, తిరిగి ఇస్తామని, కామారెడ్డి నుండి దోమకొండ పెద్దమ్మ గుడికి రావడం, రైతు ఒప్పుకోకపోవడం, పోలీస్ కేసు పెడతానని రైతు అనడంతో కాలభేరంకు వచ్చారు. బాధితుడు మాట్లాడుతూ, నన్ను బెదిరిస్తూ రాజకీయాలు చేస్తున్నారని, తన భార్య బంగారాన్ని తాకట్టుపెట్టి ఇంటి ఈ ఎం ఐ కోసం బ్యాంకులో రుణం తీసుకుంటే, బంగారం లేకుండా చేస్తానని బెదిరిస్తున్నారని బాధితుడు వాపోయారు. గతంలోను సైతం దోమకొండ ఎన్ డి సి సి బ్యాంకులో మహిళా రైతు ఖాతా నుండి కొనుగోలు కేంద్రంలో తన తండ్రి పేరిట పాడీ నగదును కొట్టించారు. దోమకొండ పిఎసిఎస్ సీఈఓ పన్యాల బాల్ రెడ్డి, ప్రోత్సలం తోనే తతంగమంతా జరిగింది. కామారెడ్డి జిల్లాలోని 25 మండలాలలో136 బ్యాంకులు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు కామారెడ్డి జిల్లాలో అనేక బ్యాంకులలో ఎన్నో జరుగుతున్న బయటకు పొక్కకపోవడం, అక్కడక్కడ గతంలో జరిగిన రాజకీయాలు ముఖ్యంతో రైతులను, అమాయకులను, నిరుపేదను భయభ్రాంతుల గురిచేస్తూ, వినకపోతే పోలీసులతో నయానోబయను బెదిరించి మామ అనిపించి అక్రమార్జన సాగుస్తున్న వైనం జిల్లా వ్యాప్తంగా ఉన్నప్పటికీ, బ్యాంకులు, ఇతర శాఖ అధికారులు ఉచిత సలహాలు ఇస్తూ, వారు అంటే ఏమనుకుంటున్నారు. అంటూ బెదిరించడం, వినకుంటే కేసులు తిరగ తోడడం పరిపాటిగా మారింది. గతంలో దోమకొండ మండలంలో అనేక అక్రమాలు జరిగిన బయటకు పో క్కని వైనం నెలకొంది. రైతులను డిపార్టరుగా చేస్తూ వారికి సి బి ల్ కోల్పోయేలా చేస్తున్న వైనం బ్యాంకులకు దక్కింది.



## ఘనంగా డా.బిఎస్ రావు ప్రధమ వర్ధంతి

తొర్రూర్ జూలై 13 వాయిస్ టూడే: తొర్రూర్ పట్టణం నందలి బీరప్పనగర్ లో గల శ్రీ నలంద పాఠశాల లో శ్రీ చైతన్య విద్యా సంస్థల వ్యవ స్థాపకులు డా.బిఎస్ రావు ప్రథమ వర్ధంతి ని ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భం గా పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ.,ఎన్నో లక్షల మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కు బాట లు వేసిన అపర విద్య భగీరథు డై నటువంటి మహోన్నత వ్యక్తి ని కోల్పోవడం ఎంతో బాధాకరం అన్నారు.వారి ని స్మరిస్తూ వారి జ్ఞాపకాల ను నెర వేరుద్దాం,వారి కన్న కల ల ను సహకారం చేద్దామని అన్నారు. ఆసియా లోనే అత్యుత్తమ విద్య ను అందించడం లో మొదటి స్థానం లో ఉందని తెలియ చేశారు.పాఠశాల అకాడమిక్ డీన్ డి యాకన్నగౌడ్,మాట్లాడుతూ.,ఎంతో మంది కి ఉపాధి అవకాశాల ను కల్పిస్తూ మరెన్నో విద్య కుసుమాల ను సమాజాని కి అందించడం లో ముందు ఉన్నటు వంటి విద్యా సంస్థ గా గుర్తింపు పొందినదని తెలియ చేశారు. కార్యక్రమంలో DGM చేతన్, AGM పద్మాకర్, ZAC శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్.డి యాకన్నగౌడ్,ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని,ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీప్రైమరీ ఇన్చార్జి శ్వేతారెడ్డి,పిఇటి లు నవీన్, శిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేట డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తా: కడియం

**రైల్వే డివిజన్ అనేది వరంగల్ ప్రజల న్యాయమైన డిమాండ్**

**ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్న బిజెపి**

**రిజర్వేషన్లు ఎత్తేసేందుకు కుట్రలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం**

**రాహుల్ గాంధీ గొప్ప మానవతావాది**

**తెలంగాణ రైల్వే ఉద్యోగుల జేఏసి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: కాజీపేట రైల్వే జంక్షన్ను రైల్వే డివిజన్గా ఏర్పాటుకు తనవంతు కృషిచేస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ రైల్వే ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ కాజీపేట రైల్వే డివిజన్ అనేది వరంగల్ ప్రజల న్యాయమైన డిమాండ్ అన్నారు. కాజీపేట్ ను రైల్వే డివిజన్గా ప్రకటించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. 3 గంట పాటు సుదీర్ఘంగా కొనసాగిని రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ ఉద్యోగుల సమస్యలను ఎంపీ కావ్యతో చర్చించారు. ముఖ్యంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ఆదనపు ప్లాట్ఫాం ల ఏర్పాటు, డివిజనల్ స్థాయి ఆసుపత్రి, రైల్వే పెన్షనర్లకు భవనం, కాజీపేట టౌన్ స్టేషన్ లో వాటర్ ఫిల్లింగ్ పాయింట్ ఏర్పాటు, వ్యాగన్ కోచ్ ఫ్యాక్టరీలో 50 శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఇతర సమస్యలపై రౌండ్ టేబుల్ చర్చించారు. రైల్వే ఉద్యోగుల సమస్యలపై పార్లమెంట్ లో పోరాటం చేస్తానని కావ్య అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రైల్వే జేఏసీలో ఒక మెంబర్ గా సమస్యల పట్ల పోరాటం చేస్తానన్నారు. అంబెడ్కర్ రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎత్తేసేందుకు కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ గొప్ప మానవతావాది అని ప్రజల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ ఒక నియంతల వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేటీకరణను కాంగ్రెస్ ఎంపీలు అంతా కలిసి అడ్డుకుంటామని స్పష్టం చేసారు. రైల్వే ఉద్యోగులకు అండగా ఉండి సమస్యల పరిష్కార దిశకు కృషి చేస్తానన్నారు.

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ...

కేంద్ర బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు, దళితులు, బీసీలు, గిరిజనులకు మోదీ ఎలాంటి గ్యారంటీ ఇవ్వరని దేశంలోని ఇద్దరు ముగ్గురు సంపన్న పారిశ్రామికవేత్తలకే మోదీ గ్యారంటీ లభిస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుతో ప్రజలకు రైల్వే కార్మికులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి అన్నారు. 3 నెలల కొసరి జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించాలని సూచించారు. ఒక్కో సమస్య పై ప్రత్యేకంగా రిప్రెజెంటేషన్లను తయారుచేసి పరిష్కార దిశగా కృషి చేద్దామని ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. బల్లార్షా నుండి విజయవాడకు వెళ్లే ట్రైన్ లో వాటర్ సమస్య లేకుండా కాజీపేట వద్ద వాటర్ ఫీలింగ్ పాయింట్ ఏర్పాటుకు రిప్రెజెంటేషన్ తయారు చేసి ఎంపీ ద్వారా కేంద్ర రైల్వే మంత్రికి దృష్టికి తీసుకెళ్దాం అన్నారు. కాజీపేట బ్రిడ్జి పనులు ఆరు నెలల్లో పూర్తి చేస్తాం అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ అవసరం ఉందని అన్నారు. డివిజన్ ఏర్పాటుకు నా వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు.

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..

అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల శాశ్వత కార్యాలయం కోసం కాజీపేటలో స్థలాన్ని గుర్తించి ఇస్తానని హామీనిచ్చారు. కాజీపేటతో తనకు విడిదీయని బంధం ఉందని, రైల్వే ఉద్యోగులు పడుతున్న కష్టాలు తనకు తెలుసని ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలీ, కాంగ్రెస్ పార్టక రాష్ట్ర నాయకులు డాక్టర్ పులి అనిల్, జేఏసీ కన్వీనర్ దేవుళ్లపల్లి రాఘవేందర్, తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ నర్సింగరావు, మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు కాలువ శ్రీనివాస్, డివిజనల్ సెక్రటరీ రవీందర్, సంఘ్ డివిజనల్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, కె.ఎన్ రావు, జానీ,రాజేందర్, మరియు జేఏసీలోని వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

**ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి**

**ప్రతి నెల ఒకసారి ఆసుపత్రి తనిఖీ చేస్తా..**

**ఆసుపత్రికి స్టాప్ సమయానికి రావాలి.**

**నేరుగా ఆసుపత్రిలో పేషంట్ వద్దకు వెళ్లి వైద్యం అందుతుందా లేదా అని తెలుసుకున్నారు హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



హుజూరాబాద్ జూలై 13 (వాయిస్ టుడే): ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి, ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి అని హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో సమీక్ష నిర్వహించిన హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడబిడ్డకు మగ బిడ్డ పుడితే 12000 ఆడబిడ్డ పుడితే 13000 తో పాటు కెసిఆర్ కిట్టు ను ఇవ్వడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇవ్వటం లేదని వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 15 నుండి 20 డెలివరీ అయ్యేలా చూడాలని డాక్టర్స్ ని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైకాలజిస్ట్ ఉన్నాడని గ్రామాల్లో ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పై అపనమ్మకం పోవాలంటే డాక్టర్లు తో పాటు ఆసుపత్రి స్టాప్ సమయానికి రావాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల ఒకసారి అకస్మాతిగా తనిఖీ చేయడం జరుగుతుందని వారికి తెలియజేశారు. తనిఖీకి వచ్చినప్పుడు సమయానికి రాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కువ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కాబట్టి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించి వారి నమ్మకం కలిగించాలని కోరారు. డాక్టర్లు కు ఆసుపత్రికి తన సహాయ సహకారాలు తన కృషి ఉంటుందని తెలియజేశారు. రాజకీయాలకతీతంగా నిరుపేదలకు వైద్యం అందించే విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. నేరుగా ఆసుపత్రిలో ఉన్న ప్రతి ఒక పేషంట్ వద్దకు వెళ్లి వైద్యం అందుతుందా లేదా అని వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్య ఉంటే తమ వద్దకు తెలియజేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్టాప్ పాల్గొన్నారు.




## ఆధ్వర్యంలో అండర్-17 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

భీమదేవరపల్లి వాయిస్ టుడే జులై 13: ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐ.ఏ.యు.వై.ఏస్.ఏ) స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే అండర్-17 క్రికెట్ టోర్నమెంట్, ముల్కనూర్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో భీమదేవర పల్లి మండలంలోని వివిధ గ్రామాలనుండి మొత్తం పది జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ అధ్యక్షులు తిరుమల రిషి, ఏస్.ఆర్.టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మొగిలి విచ్చేశారు. ఈ టోర్నమెంట్‌కు ఎంపైర్లుగా స్టాలిన్, శ్రీను మరియు ప్రశాంత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా తిరుమల రిషి మాట్లాడుతూ, పిల్లలలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే విధంగా క్రీడలను మరియు ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు నగదు బహుమతిని మరియు ట్రోఫీని ఆదివారం నాడు జరిగే ఫైనల్ తర్వాత అందజేయడం జరుగుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు హుస్సేన్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ టీం సభ్యులు వంశీ, ముల్కనూర్ సభ్యులు చందర్, అంజి రెండి, చంటి, మనోజ్, గిరిచరన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**పట్టణ సి ఐ వరగంటి. రవి**

జమ్మికుంట జూలై 13(వాయిస్ టుడే): మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో జమ్మికుంట పట్టణ సిఐ రవి ఆధ్వర్యంలో సైబర్ నేరాల మీద, యువత త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సీసీ కెమెరాల గురించి అలాగే కొత్త చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రవి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు, గంజాయి వాటికి దూరంగా ఉండాలని, ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్ లాంటివి మానుకోవాలని కొత్త చట్టం ప్రకారం శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని, యువత వారి భవిష్యత్తును పాడు చేసుకోకూడదని కోరారు

## ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం బలాదూర్

**రోడ్డు ప్రమాదంలో అంగవైకల్యం వచ్చిన ఆత్మవిశ్వాసంతో ముందుకు వెల్డింగ్ షాపు ను నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న గట్టు మధు వికలాంగుల పెన్షన్ ఇప్పియ్యాలంటూ మంత్రికి వేడుకోలు**



చిగురుమామిడి (వాయిస్ టుడే): అవయవాలు సరిగా ఉన్న జీవించడం భారమవుతున్న నేటి సమాజంలో, అంగవైకల్యం ఉన్న ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఓ నిరుపేద యువకుడు. వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన గట్టు మధు దాదాపు మూడు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తన కాలును పోగొట్టుకున్నాడు. అంతటితో కృంగిపోకుండా ఆత్మవిశ్వాసం గుండె ధైర్యంతో ముందుకు వెళ్తున్నాడు మధు. నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు మధుకు ముగ్గురు పిల్లలు,ఎలాంటి ఆస్తిపాస్తులు లేని మధు ఆరోగ్యం నుంచి కోలున్నాక. కృత్రిమ కాలుతో వెల్డింగ్ షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని వెళ్లదీసుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి పింఛన్ మంజూరు కాకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నైనా పెన్షన్ అందుతుందో ఏమో అని ఆశగా ఎదురు చూస్తున్నాడు గట్టు మధు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని కోరుతున్నాడు. వికలాంగుడి నైన తనను ప్రభుత్వం ఆదుకొని,ఎవరైనా దాతలు తోడ్పాటును అందించి ఆర్థిక సహాయం అందజేసి మరింత ఉపాధి కలిగేలా చూడాలని గట్టు మధు కోరుతున్నాడు.



## రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా మురికి గుంత - ఆధిమరిస్తే అనంతలోకాలకే

జమ్మికుంట జూలై 13 (వాయిస్ టుడే): మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులో ప్రమాదకరంగా మారిన మురికిగుంత మూడు సంవత్సరాల క్రితం ఈ మురికి గుంతను చెత్త చెదారం పేరుకుపోయిన సందర్భంలో ఈ గుంతను తవ్వడం జరిగింది. సమస్య పరిష్కారం అయిన అనంతరం మళ్లీ దానిని మరమ్మత్తు వదిలేశారు. చాలా సార్లు మున్సిపల్ కమిషనర్ కు మిగతాధికారులకు ఎన్నిసార్లు కలిసిన కూడా మరమ్మత్తుల నిమిత్తం వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు స్పందించకపోవడం గమనార్హం.ఈ దారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులకు ఈ గుంత ప్రమాదకరంగా మరింది. రాత్రి సమయంలో సరిగ్గా కనబడకపోవడం ఆ ప్రాంతం అంత చీకటి మాయంగా ఉంటుందనీ అదే సమయంలో ఆ దారి నుండి వస్తున్న వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆ వార్డుకు సంబంధించిన ప్రజలు దీనిని వెంటనే మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వారు అధికారులను కోరుతున్నారు .



## విద్యావేత్త గట్ల రాంరెడ్డి దంపతులను సన్మానించిన విద్యార్థులు

**నా ఊపిరి ఉన్నంతవరకు షార్ట్ హ్యాండ్ , స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ అందిస్తా: ప్రముఖ విద్యావేత్త గట్ల రామ్ రెడ్డి వెల్లడి**

వరంగల్ జులై 13 (వాయిస్ టుడే): తన ఊపిరి ఉన్నంతవరకు విద్యార్థులకు ఉచితంగా షార్ట్ హ్యాండ్ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను అందిస్తానని ప్రముఖ విద్యావేత్త ఇన్స్పైర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సీఎండీ గట్ల రాంరెడ్డి అన్నారు. శనివారం శివనగర్ లోని ఇన్స్పైర్ ఎడ్యుకేషనల్ ట్రస్టులో 40వ బ్యాచ్ షార్ట్ టైం శిక్షణ పొందిన విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రముఖ విద్యావేత్త గట్ల రాంరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ పాలిటెక్నిక్ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ జి.వెంకట్ నారాయణ హాజరయ్యారు. మరో అతిథిగా పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా కార్యక్రమ అతిథి శమంతుల శ్రీనివాస్ విద్యావేత్త గట్ల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షార్ట్ హ్యాండ్ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ లో ఇప్పటివరకు 40 బ్యాచులు పూర్తయ్యాయని సుమారు 400 మంది వివిధ ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. వందన హై స్కూల్ కరస్పాండెంట్ ఆడెపు శ్యామ్ మాట్లాడుతూ గట్ల రాంరెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ గా పదవీ విరమణ పొందిన కూడా సేవే దృక్పదంగా ఉచితంగా షార్ట్ హ్యాండ్ స్పోకెన్ ఇంగ్లీష్ అందిస్తున్నాడని అన్నారు.ముఖ్య అతిథి డాక్టర్ జి వెంకట్ నారాయణ మాట్లాడుతూ రామ్ రెడ్డి వద్ద శిక్షణ పొందిన సుమారు 4000 మంది వివిధ రంగాలలో స్థిరపడ్డారని రామ్ రెడ్డిసేవలను కొనియాడారు. శిక్షణ పొందిన విద్యార్థులు తమ శిక్షణ పూర్తయిన సందర్భం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో విద్యావేత్త గట్ల రామ్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. గట్ల రాంరెడ్డి తో పాటు వీడ్కోలు సమావేశానికి హాజరైన, ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. వెంకట నారాయణ వందన హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆడపు శ్యాంసుందర్, పోప రాష్ట్ర అధ్యక్షులు శామంతులశ్రీనివాస్, న్యాయవాది వాసం సదానందం, తులసి, గ్రూప్స్ కు అర్హత సాధించిన బోయిన శేఖర్, విశ్రాంత ఉపాధ్యాయుడు బత్తుల సత్యమును విద్యార్థులు బోకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వీడ్కోలు సమావేశంలో శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## క్రిప్టో కరెన్సీలోకి మార్చి లాభాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

వరంగల్ జులై 13 (వాయిస్ టుడే) వరంగల్ మట్టెవాడ బ్యాంకు కాలనీ కి చెందిన ఒక వ్యాపారవేత్త ను కొంతమంది నేరస్తులు ఢిల్లీ నుండి వాట్సప్ లో ఫోన్ చేస్తూ ఐదు కోట్లు పెట్టుబడి పెట్టినట్లయితే 15 కోట్లు వస్తాయని నమ్మబలుకగా, సదరు వ్యాపారి నేరస్థుల యొక్క సూచన మేరకు హైదరాబాదులో గల ఒక ఇంటిలో ఐదు కోట్లు వారికీ ఇవ్వగా ఆ ఇంట్లో ఉన్న వ్యక్తి వ్యాపారి ఇచ్చిన ఐదు కోట్ల రూపాయలను హవాలా రూపంలో ఢిల్లీకి పంపించినాడు. ఆ తరువాత సదరు వ్యాపారికి అకౌంట్లో ఎలాంటి డబ్బులు జమ కాకపోయేసరికి మోసపోయిన అని గ్రహించి మట్టువాడ పోలీసుస్టేషన్ లో గత రెండు నెలల క్రితం ఫిర్యాదు చేయగా, అట్టి ఫిర్యాదును స్వీకరించిన మట్వాడ పోలీసులు ఒక నేరస్తుడి ద్వారా ఇంకొక నేరస్తుని పట్టుకుంటూ ఢిల్లీలో గల నేరస్తులైన సుమిత్ సింగ్, కరందీప్ సింగ్, సచిన్ శుక్లాలను ఢిల్లీకి వెళ్లి అరెస్టు చేసి వారిని శనివారం నాడు మటువాడ పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వరంగల్ న్యాయమూర్తి ముందు హాజరు పరిచగా వారిని జుడిషియల్ రిమాండ్ కు పంపించారు. ఈ సందర్భంగా మట్వాడ ఇన్స్పెక్టర్ టి.గోపి ప్రజలకు ఎవరైనా ఏదైనా సంస్థలో పెట్టుబడి పెట్టినట్లయితే రెండింతలు, మూడింతలు, వస్తాయి అని చెప్పినట్లయితే, ఎవరూ కూడా నమ్మవద్దు అని ఆ తర్వాత డబ్బులు పోగొట్టుకొని బాధపడవలసి ఉంటుందని, కావున ప్రజలందరూ ఇలాంటి మాటలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేసినారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్ష్య పదవికి హుజురాబాద్ వాసి నామినేషన్



హుజురాబాద్ జూలై 13 (వాయిస్ టుడే): హుజూరాబాద్ పట్టణానికి చెందిన అడ్వకేట్ ఎస్. వై థామస్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధక్ష్య పదవికి నామినేషన్ దాకలు చేయడం జరిగింది. గత పదమూడు ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అయిన ఎన్ ఎస్ యు ఐ లో చురుగ్గా పనిచేస్తున్న కాలేజ్ ప్రెసిడెంట్ నుండి మొదలు పెట్టి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పలు జిల్లాలకు ఇంచార్జ్ గా సేవలు అందించాడు. రాష్ట్ర యువత లో మంచి గుర్తింపు పొందిన నాయకుడు. రాష్ట్ర నలుమూలలలో యువతకు సుపరిచితమైన యువ నాయకుడు. ఎన్నో విద్యార్థి సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తున్న నాయకుడు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

పెద్దపల్లి జిల్లా: జులై 13 (వాయిస్ టుడే) గోదావరిఖని: పేకాట స్థావరం పై దాడి పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు పరారిలో మరో ఇద్దరు రూ17,200 నగదు, 04 మొబైల్స్ , 02 బైక్‌లు ,01 ఆటో స్వాధీనం. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ రవి ప్రసాద్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 07 గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. మరో ఇద్దరు పారిపోవడం జరిగింది. పట్టుబడిన వారి వద్ద నుండి రూ.17,200 నగదు, 04 మొబైల్స్, 02 బైక్‌లు, 01 ఆటో ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనం, ఆటో మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.





## గోరింటాకు పండగ ఘనంగా నిర్వహించిన సోమవారపు లావణ్య

పెద్దపల్లి జిల్లా జులై 13 (వాయిస్ టుడే) గోదావరిఖని: జోహార్ నగర్ సరస్వతి విద్యా మందిర్ లో మెహేంది కార్నిమల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోమవారపు లావణ్య పాల్గొని పిల్లలకు వారి తల్లిదండ్రులకు సంస్కృతి సంప్రదాయాల విలువలనుఅలాగే ఆషాడ మాసంలో ఉన్నటువంటి గోరింటాకు విశిష్టతను మరి పిల్లలకు వారి తల్లిదండ్రులకు కూడా నేర్పించడం జరిగింది మరియు ఈ యొక్క కార్యక్రమంలో ఎంత ఉత్సాహంతో పిల్లలు వారి తల్లిదండ్రులు గోరింటాకు కార్యక్రమంలో పాల్గొని గోరింటాకు వారి చేతులకు పెట్టుకొని పిల్లల వారి తల్లిదండ్రులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సరస్వతి విద్యా మందిర్ కార్యదర్శి రవీందర్ శ్రీనివాస్ పద్మ సుమాంజలి జ్యోతి అధిక సంఖ్యలో పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రోటు వెయిటర్ దొంగ అరెస్ట్

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ జులై13(వాయిస్ టుడే) సుల్తానాబాద్, వ్యవసాయ పనులకు వినియోగించే రోటు వెయిటర్ ను దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు మాజీ దొంగ. పోలీసుల కథనం ప్రకారం శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి వివరాలను వెల్లడించారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన జంగా తిరుపతి రెడ్డి పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో పది ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని అలాగే కొలనూరు లో పది ఎకరాల భూమిని సాగు చేస్తూ జీవిస్తున్నాడని నిత్యం వ్యవసాయ పనులకు సుల్తానాబాద్ లో నివసిస్తూ తిరుపతిరెడ్డి రాకపోకలు సాగిస్తుండగా సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో తొగరి అశోక్ వ్యవసాయ భూమి వద్ద శక్తిమాన్ కంపెనీకి చెందిన లక్ష పదివేల రూపాయల రోట్ వెయిటర్ కనిపించడంతో దొంగ లించాలనే ఆలోచన రాగ కొత్తపల్లిలో ఉన్న తన ట్రాక్టర్ ను సుద్దాల గ్రామానికి తీసుకువచ్చి అశోక్ వ్యవసాయ పొలంలో ఉన్న రోటు వెయిటర్ ను ట్రాక్టర్ కు తగిలించుకొని వెళ్లాడని సీఐ వివరించారు శనివారం పోలీసులు మండల కేంద్రంలోని వడ్డెరకాలని సమీపాన వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ కు రోటు వెయిటర్ తగిలించుకొని వెళుతున్న తిరుపతిరెడ్డి అనుమాన స్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసుకొని చోరీకి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు కృషిచేసిన ఎస్సైలు శ్రవణ్ కుమార్ నరేష్ ఏఎస్ఐ తిరుపతి కానిస్టేబుల్ రమేష్ లను ఎస్సై అభినందించారు..



## ఇంటింటా ఫీవర్ సర్వే

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై13(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయన్న సమాచారం మేరకు స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ ఐదు టీమ్ లు గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఇంటింటికి తిరిగి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది నీరు నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఆయిల్ బాల్స్ దోమలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఫాగింగ్ చేయడం జరిగింది. సోమవారం గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్ సీజనల్ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ఎంపీఓ ఫయాజ్ అలీ, ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆశ వర్కర్లు,పాల్గొనడం జరిగింది.

## నేత్రదానం చేసిన పోలాడి సాయికుమార్

కరీంనగర్ జులై 13(వాయిస్ టుడే )బొమ్మకల్ గ్రామంలోని కృష్ణా నగర్ కు చెందిన పోలాడి కరీంనగర్ లోని కోతి రాంపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిగా అతని కోరిక మేరకు తండ్రి పులాడి మహేందర్, అతని అన్నయ్య పోలాడి సందీప్ నేత్ర వైద్యశాల వైద్యులచే నేత్రాలను సేకరించి హైదరాబాద్ లోని ఎల్. వి. ప్రసాద్ నేత్ర వైద్యశాలకు నేత్రాలను పంపించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పుర ప్రముఖులు, యువకులు, ఇంజనీర్ కొల అన్నారెడ్డి, చింతల కిషన్, ఎలగందుల నందకుమార్, దేవరకొండ అజయ్, మామిండ్ల కిరణ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అన్ని వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

### సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి



చిగురుమామిడి (వాయిస్ టుడే): అన్ని వర్గాల అభివృద్దె లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, సీఎం సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్, నవాబుపేట, గాగిరెడ్డిపల్లె, ఇందుర్తి,రామంచ ముల్కనూర్, పీచుపల్లే సీతారాంపూర్, లంబాడిపల్లె, ఓగులాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు కంది తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లోని 58 మంది లబ్ధిదారులకు 10,61,000 (10లక్షల 61వెయ్యి) రూపాయల చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దనే లక్ష్యంతో వారిని ఆదుకునేందుకు సీఎం సహాయ నిధిని అందిస్తుందన్నారు. తక్కువ సమయంలోనే ఎక్కువ మందికి సీఎం సహాయనిధి చెక్కులు వచ్చేందుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబొద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, సోషల్ మీడియా మండల కన్వీనర్ బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖల అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,నరాల రాజయ్య, చింతపుల నరేందర్ పటేల్, ఏంద్రా అనిల్,వంటకాల సంపత్ రెడ్డి, పూదరి వేణుగోపాల్ గౌడ్, పీచు మల్లారెడ్డి,తేలు వెంకన్న యాదవ్, చందబోయిన సంపత్ యాదవ్, నాయకులు సాంబారి బాబు,కాత తిరుపతి,గుంటి ఎల్లయ్య, కలువల రాజేశ్వర్ రెడ్డి,బండోజు రాజేందర్, చీకుట్ల సదయ్య,సబ్బని సంపత్, సంతోష్ రెడ్డి,కూతురు రవీందర్ రెడ్డి,మాడ శ్రీనివాస్, వర్కోలు సంతోష్,గట్టు శ్రీనివాస్, కూరెళ్ళ కిషోర్, కిష్టారెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాల్లో బదిలీ మార్గదర్శకాలపై హైకోర్టు స్టే




హైదరాబాద్: మైనారిటీ గురుకులాల్లో బోధన, బోధనేతర సిబ్బంది బదిలీల నిమిత్తం ఆ శాఖ కార్యదర్శి ఈ నెల 6న జారీ చేసిన మార్గదర్శకాల అమలును ఈ నెల 18 వరకు నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ గురుకుల సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన మార్గదర్శకాలను సవాలు చేస్తూ జి.హేమలత, మరికొందరు వేర్వేరుగా పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. గురుకులాల సిబ్బందిని తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ సర్వీసు నిబంధనల పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం 2022 జులై 7న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయితే వాటిని సవాలు చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించగా, వాటి అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా బదిలీ మార్గదర్శకాలను జారీ చేయడం చట్ట, రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుంటూ యూనిట్ ట్రాన్స్‌ఫర్ కింద మార్గదర్శకాలు జారీ చేశారన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. వివరణ ఇవ్వాలని గురుకులాల కార్యదర్శిని ఆదేశిస్తూ విచారణను 18కి వాయిదా వేశారు.




## అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్‌పై కాల్పులు

పెన్సిల్వేనియా: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ర్యాలీలో కాల్పులు చోటుచేసుకున్నాయి. పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో గాయపడిన ట్రంప్‌ని ఆస్పత్రికి తరలించారు. దుండగుడి కాల్పుల్లో ట్రంప్ చెవికి గాయమైంది. ఈ కాల్పుల్లో ర్యాలీకి హాజరైన ఓ వ్యక్తి మరణించినట్లు తెలుస్తోంది. కాల్పులు జరిపిన దుండగుడిని భద్రతా బలగాలు హతమార్చినట్లు సమాచారం.

ట్రంప్ ప్రచారం నిర్వహిస్తుండగా దుండగుడు కాల్పులు జరిపాడు. దీంతో ఆయన ఒక్కసారిగా స్టేజిపై కింద పడిపోయారు. భద్రతా సిబ్బంది వెంటనే ట్రంప్ చుట్టూ రక్షణగా చేరారు. మాజీ అధ్యక్షుడిని వేదికపై నుంచి దించి ఆస్పత్రికి తరలించారు. ట్రంప్ ప్రస్తుతం సురక్షితంగానే ఉన్నట్లు భద్రతా అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

**దాడిని తీవ్రంగా ఖండించిన బైడెన్ :** ట్రంప్‌పై దాడిని అధ్యక్షుడు బైడెన్ తీవ్రంగా ఖండించారు. కాల్పుల ఘటనపై భద్రతా ఏజెన్సీల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమెరికాలో హింసకు చోటు లేదని పేర్కొన్నారు.

# మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం

### విద్యార్థులు వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి

### సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ శౌరెడ్డి



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై13(వాయిస్ టుడే) మనదేశం ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత దేశం అని, విద్యార్థులు విద్యార్థి దశ నుండే వ్యవసాయం పై అవగాహన కలిగి ఉంటే మున్ముందు ఎన్నో నూతన ఉత్పత్తులకు కారణ భూతులవుతారని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ హెచ్ఎం ఫాదర్ కాసు శౌరెడ్డి పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని పొలాలలో ఫాదర్ శౌరెడ్డి, ఉపాధ్యాయినిలు రజిత, జవేరియా ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఒక రైతు వరి ధాన్యం పండించడానికి అవలంభించే పద్ధతులను స్వయంగా విద్యార్థులకు వివరిస్తూ వారితో పంటపొలాలలో పొలంపనులు చేయిస్తూ అవగా హనకల్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ శౌరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రపంచానికి వెన్నెముక వంటివారని, రైతును రాజు అనేకంటే చక్రవర్తి అని సంభోధిస్తే సరైన పిలుపు అని అన్నారు. వ్యవసాయం చేస్తూ రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు, నీటి ఎద్దడి, చీడపీడలు అన్నారు. జూలై నెలలో వర్షాలు కురిసి నప్పుడు వంటలు వేస్తారని, వర్షాలు బాగా కురుస్తే పంటలు బాగా పండుతాయని లేని ఎడల ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. వర్షానికి ప్రత్యామ్నాయంగా బోరుబావులు, కెనాల్ వాటర్, బావుల పైన ఆధారపడతారన్నారు. తమ పిల్లలను చదివించడంకోసం రైతులు పొలాల్లో పడుతున్న కష్టాలను కళ్లారా చూపించడం ముఖ్యఉ ద్దేశమన్నారు. అతేకాకుండా విద్యార్థులు చదువుల్లోడాక్టర్, ఇంజనీర్, లాయర్ అన్న అతికొద్ది కోర్సులనే కాకుండా వ్యవసాయం పై కూడా ఆసక్తి కలిగి ఉంటే మున్ముందు ప్రత్యామ్నాయ మార్గాలు - ఆలోచించి గొప్ప వ్యవసాయ సైంటిస్టుగా ఎదిగి రైతులకు అండగా నిలుస్తారన్న సదుద్దేశంతోనే నేటి కార్యక్రమం చేపట్టామని ఇందుకు సహకరించిన రైతులకు, ఉపాధ్యాయినిలకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయం అనేది మానవ నాగరికత, మనుగడకు అనేక లాభాలను కలిగి ఉన్నాయి. వ్యవసాయం అనేది రైతులకు వెన్నెముక మంటిది. రైతులే లేకుంటే మనమే లేము. రైతుల వల్లనే మనం బ్రతుకుతున్నాము. రాత్రనకా, పగలనక చాలా కష్టపడి రైతులు మనకొసం ఆహారధాన్యాలను పండిస్తున్నారు. అందుకే వారికి మనం ప్రత్యేక గౌరవం ఇవ్వాలి, విద్యార్థి సంజయ్ మాట్లాడుతూ రైతులు ఒక పద్ధతిద్వారా మొక్కలను, జంతువులను పెంచి నిర్థిష్టమైన పద్దతిలో ఆహారాన్ని ఉత్పత్తి చేయడాన్నే వ్యవసాయం అటారు. రైతులు ఎంతో కష్టపడి మనకోసం లాభాపేక్షలేకుండా ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. భారత దేశంలోని సారవంతమైన భూముల్లో ఎన్నోరకాల వంటలు వండుతాయి. రైతులు పంటలు పండించడం ద్వారా ప్రపంచంలోనే ఆహారకొరత లేకుండా ఉంటుంది. రైతులు లేకపోతే దేశంలో ఆకలిఛావులతో మిగిలిపోతుంది. వీలైనంతలో రైతులకు పంటలు పండించడంలో సహాయంచేయాలి,విద్యార్థి గౌరవ్ మాట్లాడుతూ వ్యవసాయం అనేది దేశానికి వెన్నెముకవంటిది. మనదేశంలో మొట్టమొదటి స్థానాన్ని ఆక్రమించుకున్న ఉద్యోగం వ్యవసాయం. మన దేశంలో రబీ, ఖరీఫ్ అనే రెండు రకాల పంటలు వేస్తారు. చాలా ముఖ్యమైన పంటల్లో వరి, మొక్కజొన్న, గోదుమలు, చిరుధాన్యాలు. మొట్టమొదటిగా వ్యవసాయం అనేది దేశానికి వెన్నెముక వంటిది అన్నాము, దానికి కారణం ముఖ్యంగా రైతులు.

వ్యవసాయమనేది చాలా కష్టసాధ్యమైన పని. వ్యవసాయం చేయాలంటే నీళ్లు, కరెంటు, కాలంసరిగా ఉండాలి. పంటబాగా పండాలంటే మందుబస్తాలు ఉండాలి, ఈ మధ్య మందుబస్తాల రెట్లు మండిపోతున్నాయి. ముఖ్యంగా సరిపడా పెట్టుబడికోసం డబ్బులు ఉండాలి. రైతుల కష్టాలు చిన్నారులు వడకుండా ఉండాలంటే ముఖ్యంగా చదువుకొని జాబ్ చేసుకోవడమే కాకుండా రైతులకు తమవంతుగా సహాయసహకారాలు అందించాలి.ఈ కార్యక్రమంలో పాఠశాల డ్రైవర్ తోటపల్లి సంతోష్, ఉపాధ్యాయినిలు ఎస్. రజిత, జవేరియా, రైతు సంపత్, లతోపాటు సుల్తానాబాద్ సెయింట్మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు రైతుకూలీలు పాల్గొన్నారు.